ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 13, జూన్ 2023 16 పేజీలు



2లో...

## అమిత్ షా టూర్ షెడ్యూల్ ఇలా..

ఖమ్మం, ప్రభాతవార్త

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటన షెడ్యూల్ ఖరారయ్యింది.. ఈ నెల 15న మధ్యాహ్నం ఒంటి గంటకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.10 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. రామయ్య దర్శనం అనంతరం భద్రాచలం నుంచి 3.30గంటలకు బయలుదేరి



2లో...

## ప్రజాగర్జన సభ సక్సెస్

- లక్ష మందికి పైగా తరలివచ్చిన ఎర్రదండు..!
- జనసంద్రంలా మారిన ప్రకాశం స్టేడియం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ అధినాయకత్వం
- ఫలించిన కూనంనేని కృషి

కొత్తగూడెం, ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సీపీఐ నిర్వహించిన ప్రజాగర్జన భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. లక్ష మందికి పైగా ప్రజలు భారీగా తరలి రావడంతో ప్రకాశం స్టేడియం మొత్తం జనసంద్రంలా మారింది.

## అక్రమ కట్టడాలకు అడ్డా... గూడెం మున్సిపాలిటీ గడ్డ



2లో...

అమ్మ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

గూడెంలో పేదోడికి ఒక న్యాయం... ఉన్నోడికి ఒక న్యాయం

మున్సిపాలిటీలో ఏం జరగాలన్నా పైసా ఇవ్వాల్సిందే

సంజీవని బల్డింగ్‌పై చర్యలేవి.?

స్థానికుడే ప్లానింగ్ అధికారి కావడం వల్లనే ఈ అక్రమ కట్టడాలకు అండ

ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్న సదరు అధికారి ఎవరు.?



2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

- మహిళా మావోయిస్టు మృతి
- వివరాలు వెల్లడించిన ఐజిపి సుందర్ రాజ్

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా చోటెబెధియా అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్లిన డిఆర్‌జి బిఎస్‌ఎఫ్ జవాన్లకు మావోయిస్టులు తారస పడటంతో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమె నుండి 303 రైఫిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ ఘటనను బస్తర్ రేంజి ఐజిపి



8లో...

## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్



16లో...

## ఐకమత్యంగా ఉన్నారని తెలియజేసేదే 3కే రన్

-14వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమంలో విజయవంతం చేయాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు



# ప్రజాగర్జన భారీ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

లక్షమందికి పైగా ప్రజలు తరలి రావడంతో సీపీఐ సత్తా ఏంటో ఇతర పార్టీలకు తెలిసినట్లైందని పలువురు చెప్పుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కూనంనేని ఆధ్వర్యంలో జిల్లా, మండల, గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం చేయడం వల్ల ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా సాయంత్రం 3 గంటల నుంచే స్టేడియంకు వచ్చారు. కొత్తగూడెం స్టేడియంతో పాటు పట్టణమంతా అరుణవర్ణమైంది. ఎర్రజెండాలు, భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఎటు చూసినా సీపీఐ జెండాలే దర్శనమిచ్చాయి. ఇప్పటి వరకు ఏ పార్టీ బహిరంగ సభలు జరిగినా ఇంతలా జనాధరణ పొందలేదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసిగి పోయారని, దినదినం పెరుగుతున్న నిత్యావసర వస్తువులు సామాన్యుడి అందుబాటులో లేకుండా పోయాయని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అదానీ,అంబానీలకు కొమ్ము కాస్తూ దేశ ప్రజలను విస్మరించాడని నాయకుడు మండిపడ్డారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న పాలన తీరును ఎండగట్టారు. ప్రజల బాగోగులు చూడకుండా ఎవరి స్వలాభం కోసం వారు పాకులాడుతున్నారంటూ మండిపడ్డారు. కమ్యూనిస్టు అధికారంలోకి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సీపీఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. సీపీఐ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా అసలు తెలంగాణ ప్రాంతం దేశంలో ఉండేది కాదని, సీపీఐ మద్దతు లేకుండా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని నారాయణ అన్నారు. కేసీఆర్ తెలివిగల వాడే కానీ, అతి తెలివి ప్రదర్శిస్తే ఇబ్బందులు తప్పవని సభా వేదికపై హెచ్చరించారు. దళితబంధు తీరు ఊరికో కోటి.. ఇంటికో ఈక మాదిరిగా మారిందని, దళితులకు మూడెకరాలు భూమి సంగతి అసలే మర్చిపోయారని తెలిపారు. 11 లక్షల ఎకరాలు పోడు భూములకు పట్టాలివ్వాల్సి ఉండగా ఇప్పుడు కేవలం 4 వేల ఎకరాలకే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని తప్పుబట్టారు. ఎన్నికల్లోకి పోకుండా ఉండేందుకు తామేమీ సన్యాసం తీసుకోలేదన్నారు. సీట్లు అడగటం తమ రాజకీయ హక్కని, బీజేపీ విధానాలు ప్రాంతానికో తీరుగా ఉంటాయని, బీజేపీకి కట్టుబానిసగా ఉన్న జగన్‌ను ఇప్పుడు ఎందుకు తిట్టిపోస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ స్కాంలు ఉన్నాయని, రాజధాని లేదని, దోచుకుంటున్నారని అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కర్ణాటక సందుల్లో గొందుల్లో బీజేపీ నేతల తిరిగినప్పటికీ ఫలితం రాలేదని, ఇప్పుడు మోడీ, అమీ, నడ్డా తెలంగాణ చుట్టూ తిరుగుతున్నారని, తెలంగాణలో బీజేపీకి అంత సీన్ లేదన్నారు. రాజ్యాంగ సంస్థ అయిన సీబీఐ, ఈడీలను పెంపుడు కుక్కలుగా మార్చేసిందని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందని, కేసీఆర్ సమా ఎవరైనా లొంగితే మరింతగా ఒత్తిడి పెంచుతుందని వారు స్పష్టం చేశారు. సీపీఐ జాతీయ హోదా రద్దు వెనుక పెద్ద దురుద్దేశం ఉందని, తమను ఎంత అణిచి వేయాలని చూసినా ఊరుకునేది లేదని, ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. దేశానికి స్వతంత్రం రాకముందే ప్రజల్లో సమానత్వాన్ని కమ్యూనిస్టులు తట్టిలేపారని, ఆ విషయాలనే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చారని కానీ ప్రస్తుత నాయకులు వాటిని మర్చిపోయారంటూ గుర్తు చేశారు. నాటి భగత్‌సింగ్, చేకువేరా, ఐలమ్మ, కొమరమ్మ, శేషగిరి తదితర నేటి త్యాగధనుల వరకు వారిచ్చిన స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతామన్నారు. బీజేపీ ముస్లీంలు మొదటి శత్రువులని, కమ్యూనిస్టులు రెండో శత్రువులు అని, క్రిస్టియన్లు మూడో శత్రువులని ప్రచారం చేస్తోందని, కానీ కమ్యూనిస్టులకు మాత్రం ఆది నుంచి బీజేపీనే ప్రథమ శత్రువని చెప్పడంతో ప్రజలు అరపులు, కేకలతో సభా స్థలి అంతా దద్దరిల్లింది.

**– జనసంద్రంలా మారిన ప్రకాశం స్టేడియం**

ప్రజాగర్జన భారీ బహిరంగ సభ సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం మొత్తం దద్దరిల్లిపోయింది. లక్ష మందికి పైగా ప్రజలు భారీగా తరలి రావడంతో ప్రకాశం స్టేడియం మొత్తం జనసంద్రంలా మారింది. మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. లక్షమందికి పైగా ప్రజలు తరలి రావడంతో సీపీఐ సత్తా ఏంటో ఇతర పార్టీలకు తెలిసినట్లైందని పలువురు చెప్పుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కూనంనేని ఆధ్వర్యంలో జిల్లా, మండల, గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం చేయడం వల్ల ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా సాయంత్రం 3 గంటల నుంచే ప్రకాశం స్టేడియంకు వచ్చారు. కొత్తగూడెం స్టేడియంతో పాటు పట్టణమంతా అరుణవర్ణమైంది. ఎర్రజెండాలు, భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఎటు చూసినా సీపీఐ జెండాలే దర్శనమిచ్చాయి. ఇప్పటి వరకు ఏ పార్టీ బహిరంగ సభలు జరిగినా ఇంతలా జనాధరణ పొందలేదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కూనంనేని సాంబశివరావు పడిన శ్రమకు తగిన ఫలితం దక్కినట్లైంది. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# అమిత్ షా టూర్ షెడ్యూల్ ఇలా..

(మొదటి పేజీ తరువాయి..)

సాయంత్రం 4గంటలకు ఖమ్మం చేరుకుంటారు. సాయంత్రం 4.50 నుంచి 5.50 వరకు బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం 6.45 గంటలకు హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

# గిరిజన గురుకులంలో దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

## ఉత్సవాలను ప్రారంభించిన డేవిడ్ రాజ్



భద్రాచలం ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్వసాలు భద్రాచలం గిరిజన గురు కుల పాఠశాల, కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఓ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ డేవిడ్ రాజ్ ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. జాతీ య పతాకా విష్కరణ గావించారు. ఉత్స వాల ప్రారంభ సూచికగా బెలూ న్స్ విడిచి పెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వి ద్యారంగంలో జరిగిన ప్రగతినీ వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గౌతమ్ పోట్రూ ఐఏఎస్ సూచనలు, గిరిజన గురుకుల ఉన్నతాధికారులు సలహాలతో ఐటీడీఏ విద్యాసంస్థలు అన్ని రంగాల్లో దూసుకు వెళ్తున్నాయి అన్నారు.

**–పేరెంట్స్‌తో సహపంక్తి భోజనంలో పాల్గొన్న ఆర్సిఓ**

ఆర్‌సిఓ డేవిడ్‌రాజ్ ఈ సందర్భంగా పేరెంట్స్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బాలికలకు అందుతున్న విద్య, భోజన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. తమ పిల్లలకు చక్కని విద్య, చక్కని మెనూతో భోజనం అందుతుందని, తమ పిల్లలు ఇటువంటి గురుకులాల్లో చదువుకోవడం చాలా సంతోషంగా ఉందని బాలికల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తోకల చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆర్సీఓ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు అడ్డా... గూడెం మున్సిపాలిటీ గడ్డ

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 12 – ప్రభాతవార్త:

"వడ్డించే వాడు మనోడైతే... చివరి బంతిలో కూర్చున్నా మనకు దండిగానే వేస్తారు" అన్న సామెతలా ఉంది ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ అధికారి తీరు... స్థానికతను ఆసరాగా చేసుకున్న సదరు అధికారి అక్రమ కట్టడాలకు దర్జాగా... అనధికారికంగా అనుమతులు ఇస్తూ అసలు తన పరిధిలో ఎలాంటి అక్రమ కట్టడాలు జరగడం లేదంటూ అధికారులకు తప్పుడు నివేదికలను అందజేస్తున్నారు... ఒకటా రెండా... మొత్తం 36 వార్డుల్లో అక్రమ నిర్మాణాలు, కట్టడాలు, ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అక్రమ కట్టడాలకు అండగా ఉన్న అధికారి ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు ప్యూన్ బస్తీలో అక్రమ నిర్మాణ పనులు యధేచ్ఛగా సాగుతున్నాయని గత నెలలో 'వార్తా' పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే నిర్మాణ పనులు ఆపివేయాలని చెప్పారు. అప్పటి నుంచి స్తబ్దుగా ఉన్న ఆ ప్రాంతంలో మరలా మెల్లమెల్లగా నిర్మాణ పనులు సాగుతున్నాయి. అందరికీ కనపడేలా నిర్మాణానికి ముందు పట్టాలు కట్టి అసలు ఏం జరగనట్లుగా కవరింగ్ ఇస్తూ బిల్డింగ్ లో మిగిలిన పనులను, ఫినిషింగ్ వర్క్‌ను మాత్రం చెకచెకగా చేస్తున్నారు. ఇది చూసిన వారంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నిర్మాణ పనులు యధేచ్ఛగా పట్టపగలు జరుగుతున్నప్పటికీ అధికారుల యాక్షన్ కరువైంది.

**– సంజీవని బల్డింగ్‌పై చర్యలేవి.?**

మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ చేతులెత్తేసిన విషయం అందరికీ తెలిసిందే. దీని బాధితులు అందరూ పోలీసులను ఆశ్రయించగా సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ దారులు ఈ బిల్డింగ్ వదిలి వెళ్లిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో కొన్ని సంవత్సరాల తర్వాత బిల్డింగ్‌కు మేమే హక్కుదారులం అంటూ మేము కొనుగోలు చేశామంటూ కొందరు వ్యక్తులు నిర్మాణ పనులు చేపట్టగా బాధితుల ఫిరానయదు మేరకు పోలీసులు వారి సమక్షంలో మున్సిపల్ అధికారులు నోటీసులు అంటించి బిల్డింగ్‌ను సైతం చిన్నపాటి కూలినచవేతలు చేసి హెచ్చరికల బోర్డులను అంటించారు. అయినా అటువంటి నోటీసులు తొలగిచి యధేచ్ఛగా పట్టపగలు, రాత్రి సమయాల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ అధికారులకు, టీపీవోలకు కూతవేటు దూరంలో ఉన్న ఈ అక్రమ నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంపై పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి నేడు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులపై పెద్ద మొత్తంలో నగదు చేతుల మారాయని దాని నిమితమే అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లుగా వ్యవహ రిస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటు వంటి యాక్షన్ తీసుకుంటారో వేచి చూడాలని ప్రజలు చూస్తుంటే అధికారులు మాత్రం ఎవరికి చెప్పకుండా గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు చేసుకోండని వారికి సిగ్నల్ ఇచ్చారో ఏమో కానీ పనులు మాత్రం ఆగడం లేదు. బిల్డింగ్ లోపల పనులు మాత్రం రోజూ జరుగుతూనే ఉన్నాయి. ఎవరికి తెలియకుండా కూలీల తో పనులు చేయించుకుంటున్నారు. నిర్మాణ పనులు అంతా పూర్తి అయిన తర్వాత రంగులు వేసి బిల్డింగ్‌ను ప్రారంభించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అసలు అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేస్తారంటూ ప్రజలు ప్రశ్ని స్తుంటే... తాము అధికారులకు కావాల్సి నంత డబ్బులు ఇచ్చేశాము... ఇక మమ్మల్ని ఎవరు ఆపరంటే అనధి కారిక అనుమతులు పొందారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. అందుకే అధికారులు కూడా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**– తూతూ మంత్రంగా నోటీసులు**

అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని సమాచారం మేరకు వెళ్లిన అధికారులు నోటీసులు జారీ చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే ఆ నిర్మాణం ఆగకుండా కొనసాగుతోంది. ఒకసారి వెళ్లి నోటీసులు ఇచ్చిన అధికారులు మరలా అసలు పనులు జరుగుతున్నాయా లేదా అని కూడా చూడరా.. అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు ఇచ్చినా ఎందుకు పనులు చేస్తున్నారో విచారణ చేపట్టి వెంటనే యాక్షన్ తీసుకోకుండా ఎందుకు నీరుగారుస్తున్నారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా ఏదో ఇచ్చామంటే ఇచ్చామంటూ నామ మాత్రంగానే నోటీసులు ఇస్తూ ప్రజల ముందు యాక్షన్ తీసుకున్నట్లు బిల్డప్‌లు ఇచ్చి తర్వాత ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వినవస్తున్నాయి.

**– అమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**

అధికారుల అసమర్థత ఏంటో ఇక్కడే బయట పడుతోంది. ఎందుకంటే అక్రమ కట్టడాల గురించి వార్తా పత్రిక వెలుగులోకి తీసుకొచ్చిన వెంటనే యాక్షన్ తీసుకున్న అధికారులు... ఏదో నామ మాత్రంగా మాత్రమే హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సదరు టౌన్ ప్లానింగ్ అధికారి స్థానికుడే కావడంతో అక్రమ కట్టడాలకు తెరలేపారని, భారీగానే ముడుపులు తీసుకొని తన అండదండలతో నిర్మాణాలు చేయిస్తున్నా డంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ఎవరూ కూడా అటువైపు రాకుండా... ఒకవేళ వస్తే వారిని ఎలా బురిడీ కొట్టించాలో మనోడికి బాగానే తెలుసు. అందుకే జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సి పాలిటీలో దర్జాగా అక్రమ నిర్మాణాలు చేయడానికి అనధికారికంగా పర్మీషన్ ఇస్తూ భారీగా దండుకుంటున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటే తప్ప అక్రమ నిర్మాణాలు ఆగవని ప్రజలు చెప్తున్నారు. మున్సి పాలిటీలో ఏ పని జరగాలన్నా డబ్బులు ఇస్తే చాలు... అసలు ఎలాంటి ఆధారాలు లేకపోయినా సరే ఆ పను లు త్వరగానే జరుగుతాయంటూ పలువురు చెప్తున్నారు. మున్సిపాలిటీలో పేదోడికి ఒక న్యాయం... ధనికుడికి ఓ న్యాయంలా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారుల నుంచి కొత్తగూడెం మున్సిపాలిటిని కాపాడాలని, ప్రభుత్వానికి రావాల్సిన ధనాన్ని దారిమళ్లించి తమ జేబులకు చేరేలా అధికారులు ముడుపులు తీసుకొని అక్రమ నిర్మాణాలు చేయిస్తున్నారంటే జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైతే ఇక మారుమూల ప్రాంతాలు, మండలాల్లో ఎలా ఉంటాయంటూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

సుందర్‌రాజ్ ధృవీకరించారు. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆదివరం సాయంత్రం ఆర్‌కెబి డివిజన్ సెక్రటరీ ప్రాగ్‌లాస్ కమాండర్ సహ ఇరవై మంది సాయుధ మావోయిస్టులు ఛోటె బెదియా ప్రాంతానికి చేరుకున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్‌జిబిఎస్‌ఎఫ్ 132 బెటాలియన్ సంయుక్త బృందం ఘటనా ప్రాంతానికి వెళ్లింది. ఈ క్రమంలో కోత్రి నంది తూర్పు ప్రాంతాలోని అమటోలా బినాగుండ కల్పర్ గ్రామాల వైపు భద్రతా బలగాలు కూబింగ్ చేసుకుంటు వెళ్లారు. ఘటనా ప్రాంతాన్ని చుట్టుముట్టిన సమయంలో రాత్రి కావడంతో అక్కడే ఉండి నిఘాను కట్టుదిట్టం చేసారు. భద్రతా బలగాల రాకను పసిగట్టిన మావోయిస్టులు వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేసారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించగా మహిళా మావోయిస్టు మృతదేహం లభ్యమైంది. భద్రత బలగాల దాడిని ఎదుర్కోలేక మావోయిస్టులు అక్కడ నుండి పారిపోయారు. మావోయిస్టులు గత ఐదు రోజుల క్రితం ఈ ప్రాంతంలో వాహనాలను దగ్ధం చేసారని తెలిపారు. పారిపోయిన మావోయిస్టు కోసం కూబింగ్ ముమ్మరంగా జరుగుతుందని, ఐజిపి సుందర్ రాజ్ తెలిపారు.

# బోడులో విద్యుత్ షార్టు సర్క్యూట్

### - భారీగా గృహ ఉపయోగ కరణాలకు నష్టం- విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమని గ్రామస్తుల ఆగ్రహం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం బోడు గ్రామంలో సోమవారం విద్యుత్తు షార్టు సర్క్యూట్ వల్ల భారీగా గృహ ఉపయోగకరణాలకు నష్టం వాటిల్లింది. వివరాల్లోకి వెళితే.. బోడు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి గ్రామానికి సరఫరా చేసే ట్రాన్స్‌ఫారం 11 కేవీ లైన్ మధ్యాహ్నం ఆకస్మికంగా తెగి గ్రామంలోకి వచ్చే లైన్‌పై పడింది. దీనితో గ్రామంలో ఒక్కసారిగా ఉలిక్కి పడేలా విద్యుత్తు వీధి దీపాలు, ఇళ్లలోని ఫ్యాన్లు, లైట్లతో పాటు, టీవీలు, ఫ్రిజ్‌లు పెద్ద సంఖ్యలో కాలిపోయాయిని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో వీధిదీపాలు మొత్తం మాడిపోగా, 45 ఫ్యాన్లు, 30 టీవీలు, 11 ఫ్రిజ్‌లు కాలిపోయాయని అంటున్నారు. విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చాలంటూ వాపోతున్నారు. తమకు జరిగిన నష్టాన్ని విద్యుత్తు శాఖ అధికారులే భరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో విద్యుత్తు తీగలకు చెట్టు కొమ్మలు అంటుకొని ఉన్నా తొలగించిన పాపాన పోరని, విద్యుత్తు బిల్లులకు మాత్రం నెలనెలా విధిగా వచ్చి డిమాండ్ చేసి ముక్కు పిండి వసూలు చేస్తారని, ఇలాంటి నష్టం జరిగిన సమయంలో ఎవరూ రారని అంటున్నారు. ఒక్కసారిగా జరిగిన సంఘటనతో బోడు గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారని గ్రామస్తులు తెలుపుతున్నారు. తేరుకునే లోపే ఇంట్లో ఉన్న విద్యుత్తు పరికరాలన్నీ కాలిబూడిదయ్యాయని విలపిస్తూ తెలుపుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు తక్షణమే విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బోడు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా బోడులో ఉన్న ఒక్క మీసేవా కేంద్రంలోని భారీ విద్యుత్తు షాక్ సర్క్యూట్‌కు సామాగ్రి అంతా కాలిపోయాయి. దీనితో ఈ ప్రాంతంలో మీసేవకు సంబంధించిన పనులు పూర్తిగా నిలిచిపోయినట్లైంది. దీనితో బోడులో రూ.లక్షల్లో నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయమై టేకులపల్లి విద్యుత్తు శాఖ ఏఈ దేవాను వివరణ కోరగా, మండుతున్న ఎండలకు తీవ్ర ఉష్ణోగ్రత పెరిగి విద్యుత్తు తీగలు సాగి తెగే అవకాశం ఉంటుందని, అలాంటి సంఘటనే బోడు, తొమ్మిదోమైలుతండా ప్రాంతంలో జరిగిందన్నారు. బోడులో భారీ నష్టం జరిగినట్లు తెలిపారు ఎండ తీవ్రత ఉన్నప్పుడు కొన్ని గృహ ఉపకరణాలు స్విచ్ ఆపుకోవడం మంచిదని, విద్యుత్తు సరఫరాతో పాటు, ఎక్కువ వేడికి తీగలు సాగి ఇలా జరుగుతుందని తెలిపారు. దీనికి బీమా కూడా వర్తించదని అన్నారు. ప్రకృతి పరంగా జరిగే సంఘటనకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన అన్నారు. మండుతున్న ఎండలకు కొన్ని చోట్ల ఇలా జరుగాయిని, ప్రజలు జాగ్రత్త వహించి కొన్ని మధ్యాహ్నం సమయంలో స్విచ్ఆఫ్ చేసుకుంటే మంచిదన్నారు.

## ప్రయాణీకులకు ఉచితంగా మజ్జిగ పంపిణి



**కల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త**
మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన దొడ్డపనేని వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన సతీమణి చిట్టెమ్మ, వారి కుమారులు దొడ్డపునేని నరసింహారావు, కృష్ణారావు సోమవారం కల్లూరు నూతన బస్టాండ్‌లో 250 మంది ప్రయాణీకులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. 60 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 56వ రోజు సోమవారం వారు స్వయంగా కల్లూరు బస్టాండ్ ప్రాంగణానికి విచ్చేసి ప్రయాణీకులందరికీ ఉచిత మజ్జిగ పంపిణీ చేయటం పట్ల టీం సత్తుపల్లి తరఫున, ప్రయాణీకుల తరఫున వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న కొండూరు



**కల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త**
మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో సోమవారం జరిగిన జమలయ్య - లక్ష్మి దంపతుల కుమార్తె ధనుశ్రీ, కుమారుడు నిఖిల్ నూతన వస్త్రాలంకరణ వేడుకలో నాయకులు కొండూరు కిరణ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగమ్మ, వంగా దామోదరరావు, దారావత్ నాగరాజు, సుభాష్, వంశీ, కిరణ్, చంద్రుపట్ల గ్రామ కార్యకర్తలు, కల్లూరు మండల నాయకులు, శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి నాగమ్మను పరామర్శించిన కొండూరు

కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామ ఎంపిటిసి నాగమ్మను వారి స్వగృహంలో నాయకులు కొండూరు సుధాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో మీ సహాయ సహకారాలు మాకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా దామోదరరావు, దారావత్ నాగరాజు, సుభాష్, వంశీ, కిరణ్, చంద్రుపట్ల గ్రామ కార్యకర్తలు, కల్లూరు మండల నాయకులు, శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పుస్తకాల ధరలు - పేదలపై బడి బరువు



**కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త :**
వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు సోమవారం పునఃప్రారంభం కావడంతో పేద,మధ్య తరగతి కుటుంబాల్లో అలజడి మొదలైంది.ఒకవైపు తమ పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రుల్లో ఆశ మరోవైపు సహకరించని ఆర్థిక పరిస్థితి.ఆ రెండిటి మధ్య వారు ఊగిసలాడుతున్నారు.ప్రతిఏటా పెరుగుతున్న పుస్తకాల ధరలు, ఫీజుల మోత ఆ కుటుంబాలకు సింహస్వప్నంలా కనిపిస్తుంది.గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది ఫీజులు, పుస్తకాల ధరలు 45శాతం అదనంగా పెరిగాయి.విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపడానికి సిద్ధం అవుతున్నారు.సెలవులు ముగిశాక మళ్లీ హోంవర్క్,స్లిప్‌టెస్ట్‌లు ఎదుర్కొవాలనే అలజడితో పిల్లలు వుంటే వారిని పాఠశాలలకు పంపడానికి స్కూల్ బ్యాగు నుండి పుస్తకాలు, ట్యూషన్ ఫీజులు గుర్తుచేసుకుంటు తల్లిదండ్రుల గుండెలు బరువేక్కుతు న్నాయి.మొత్తం మీద బరువేక్కిన బడిబ్యాగు, ధరల దరువు, చదువుల బరువుతో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతు న్నారు.పెరిగిన ఫీజులు, పుస్తకాల ధరలతో పెరెంట్స్ పర్సులు ఖాళీ అవుతున్నాయి.

## కరెంటు తీగ తెగి ఆవులు గేదెలు మృతి

**బోనకల్ ప్రభాతవార్త:**
మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని కరెంటు వైర్ తెగి ఐదు పాడి గేదలు మూడు ఆవులు మృతి చెందాయి. వివరాల్లో కెళ్తే, లక్ష్మీపురం సవుళ్ళ చేలోని మేతకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సుమారు ఐదున్నర గంటల సమయంలో ఆవులు గేదల మీద కరెంటు వైరన తెగిపడటంతో లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొంతమంది రైతులవి, 5 పాడి గేదలు, ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతులవి మూడు ఆవులు, గుడ్డురి వెంకట నరసయ్య, గేదెలు, నల్లమోతు శ్రీను, గేదెలు, పత్తి వెంకటి, పులుసు గోపి, గేదెలు, మృతి చెందాయి. సుమారు రూ.మూడు, నాలుగు లక్షల ఖరీదు చేస్తాయని బాధితులు, కన్నీరు, మున్నీరుగా తలపిస్తూ వాపోతున్నారు. దీనికి కరెంటు వాళ్ల పూర్తి బాధ్యత వహించి నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుకుంటున్నారు. ఇలాంటి సంఘటన జరిగిన, ఆరు స్పందించట్లేదని, కరెంటు వాళ్ల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి జరుగుతున్నాయని గ్రామప్రజలు వాపోతున్నారు. ఆ ఘటన చూస్తున్న ప్రజలు రైతులు కన్నీటితో వెనుతిరిగారు.

## నేరాలు-దారుణాలు

## ఆర్యవైశ్యసంఘం ప్రముఖుడు జగన్మోహన్‌రావు మృతి

**మధిరటౌన్,జూన్12ప్రభాతవార్త**



మధిర ఆర్యవైశ్యప్రముఖులు తాతాజగన్మోహన్‌రావు(65) హైదరాబాద్ లోని ఓప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. ఈయన మృతిపట్ల మాజీ ఎఎంసిఛైర్మన్ రంగా హనుమంతరావు, ఆర్యవైశ్యప్ర ముఖులు రంగా వెంకటేశ్వరరావు, రంగా అప్పారావులతో పాటు పలువురు సంతాపం ప్రకటించారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం మనందరి బాధ్యత



**వైరా,జూన్12,ప్రభాతవార్త:**
వైరా మండలం స్టేజిపినపాక గ్రామంలో కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ పిల్లల్ని పనిలో కాదు బడిలో ఉంచాలని, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి వారిని అభివృద్ధి బాటలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మొబిలైజర్ ఎక్కిరాల రామదాసు అధ్యక్షతన వహించి మాట్లాడుతూ సోమవారం స్టేజిపినపాక గ్రామంలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి స్వరాజ్యం, సుమతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో విజయవంతంగా కంటి వెలుగు శిబిరాలు

### 20వేల మందికి కంటి పరీక్షలు

### కంటి వెలుగు సిబ్బందికి ఘన సన్మానం



**వైరా,జూన్12,ప్రభాతవార్త:**
వైరా మండలంలో ఐదు నెలలుగా మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఆప్తాలమిస్ట్ వుంద్రు శ్యామ్‌బాబు తెలిపారు. 10వేల మందికి పైగా అవసరమైన దూరచూపు దగ్గర చూపు సంబంధించిన వారికి వృద్ధులకు, మహిళలకు పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు కూడా అందించామని తెలిపారు. వైరా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామ సెక్రటరీలు అన్ని విధాలుగా తమ సిబ్బందికి పూర్తిగా అవసరమైన సహాయ సహకారాలు అందించారని తెలిపారు. గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చివరి రోజు ముగిసిన కంటి వెలుగు పథకం సోమవారం నారపనేనిపల్లి గ్రామంలో విజయవంతంగా శిబిరం నిర్వహించినందుకు గ్రామ సర్పంచ్‌ను, ఎంపిటిసి, వైరా పిహెచ్‌సి సిబ్బంది, కంటి వెలుగు సిబ్బందిని గ్రామ ప్రజలు డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు, బాంధవిచౌదరి, డిఈవో కిరణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం సుజాత, వెంకటరామిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఉదయలక్ష్మి, డాక్టర్ బాంధవి చౌదరి, మానస, డాక్టర్ బాబు, సూపర్‌వైజర్ అనంతరాములు, ఏఎన్ఎం సత్యవతి, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.




# బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

## -బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి

చర్ల ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో జరగబోయే బారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని వద్దిపేట, చిన మిడిసిలేరు. కత్తిగూడెం, కొత్తూరు, తెగడ పలు గ్రామాలలో బహిరంగ సభ గురించి సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యఅతిధిగా అభినవ్ సర్దార్ పటేల్, కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. నిరుద్యోగలు, విద్యార్థులు, యువతి యవకులు, బీజేపీ



కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలొచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ విట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభుష్యలు సంతపురి సురేశ్, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, యడవల్లి శేషగిరిరావు, ఆలెం సమ్మయ్య, బోడిక సోమరాజు, చిడెం గోపి, పునెం రాణి, పునెం చంద్రకళ, సోడి జానిక, కణితి రుక్మిణి పర్సిక శ్రీను పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

## -బిజేపీ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఖమ్మం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జూన్ 15న ఖమ్మంలో బిజేపీ ఆధ్వర్యంలో జరిగే బిజేపీ బహిరంగ సభకు కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని, ఆ పార్టీ నియోజకవర్గ కో.ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నడికుడి గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అమిత్‌షా పర్యటనకు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తాటి కృష్ణ, బలరాం, నాగబాబు, చెరుకురి సతీష్‌కుమార్, కుర్సం వసంతరావు, తెల్లం చలపతి, అపకా శ్రీనివాస్, కారం చిన్నయ్య, కొర్సా రమేష్, కామయ్య, రాఘవయ్య , పూనెం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో గాలి వర్షం బీభత్సం, నెలకొరిగిన పలు వృక్షాలు, కరెంటు స్థంబాలు,

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలి వర్షానికి పలు చోట్ల వృక్షాలు నెలకు ఒరగగా విద్యుత్ స్థంబాలు పడిపోయాయి. వాతావరణం ఒక్కసారిగా మారి భారీగా గాలులు వీచగా గాలులతో పాటు వర్షం కురిసింది. ఈ గాలులకు ములకపాడు గ్రామం వద్ద ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ చింతచెట్టు పక్కనే ఉన్న ఒక హోటల్‌పై పడగా హోటల్ రేకుల షెడ్డు ధ్వంసం అయ్యింది. అలాగే అంజిపాక గ్రామంలో మడకం చిన్నక్క అనే ఆదివాసీ మహిళకు చెందిన ప్లయాష్ ఇటుకలతో కట్టిన ఇళ్ళు కూలిపోయింది. అనేక చోట్ల వృక్షాలు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడగా విద్యుత్ స్థంబాలు విరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



# మాజీ ముఖ్యమంత్రి జలగం వెంకళరావుకు ఘననివాళి

సారపాక ప్రభాతవార్త:



సారపాకలో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి సందర్భంగా వెంగళరావు విగ్రహానికి తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడారి మోహన్‌రావు, దామోదర్‌రెడ్డి, తన్నీరు వెంకటేశ్వర్లు, సాంబారెడ్డి, కృష్ణకుమార్, జెక్కుల శ్రీను, బండి నాగేశ్వరావు, గోపాల్ దుర్గారావు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్ర విజయవంతం పట్ల హర్షం

## సంబురాలు జరుపుకున్న మండల కాంగ్రెస్ శ్రేణులు

సారపాక, ప్రభాతవార్త :

మండలంలోని సారపాక గాంధీనగర్ గ్రామంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుర్గంపుడి కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో సీఎల్పి నేత విక్రమార్క మల్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుర్గంపుడి కృష్ణరెడ్డి, ముఖ్యఅతిదిగా పిసిసి మెంబర్ తాళ్లూరి చక్రవర్తి, పిసిసి మెంబర్ డాక్టర్ చంద సంతోష్, పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు కణితి కృష్ణ కేక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కణితి కృష్ణ మాట్లాడుతూ.. సీఎల్పి లీడర్ భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరిగి కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు సాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కీలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న ఈ సందర్భంగా శుభాభినందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కారం శ్రావణ్, మహిళ అధ్యక్షురాలు గోనె రేణుక, మండల కమిటీ సభ్యుడు ఉండేటి వెంకన్న, మండల కమిటీ సభ్యురాలు కామేశ్వరి చౌదరి, మండల కమిటీ సభ్యుడు తెజవత్ హరీష్, మండల కమిటీ సభ్యురాలు వీణ, దాసరి ప్రముద, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పిర్యాదు దారులకు న్యాయం చేయాలి

భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారుల సమస్యల పట్ల విచారణ చేపట్టి చట్టపరంగా భాదితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 14 మంది బాధితుల నుండి పిర్యాదులను స్వీకరించారు. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించటంతో పాటు బాధితులకు న్యాయం చేయటంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ.. రక్తం కోరత ఉన్న సమయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. అలాగే ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని, రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు మరువలేని అని అన్నారు. అత్యవసర సమయాలలో ట్రస్టు ద్వారా రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని అన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి యువకులు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు రావాలని కోరారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ.. ఈ రక్తదాన శిబిరంలో 15 మందితో రక్తదానం చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఒ వై.రాజశేఖర్‌రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, సభ్యులు కుంట శివరామ కృష్ణా, కుంట శ్రీకాంత్, బాలకృష్ణ, జయరామ్, ప్రసాద్, ఏకేష్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కొనసాగిన మండల సభ

కాటారం, జూన్ 12, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి మండల సభలో ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు తమ బాణీని వినిపించారు. రైతులు, ఎరువులు, విత్తనాలు, త్రాగునీరు, విద్యుత్తు ఇతరత్రా సమస్యలపై మండల సభలో చర్చ జరిగింది. ఈమండల సభలో వైస్ ఎంపిపి చీర్ల తిరుమల, ఎంపిటీసీలు తోట జనార్ధర్, జాడీ మహేశ్వరి, మహేష్ రవీందర్ రావు, బాసాని రవి, హట్కర్ రూపాదేవి, ఉడుముల విజయ లక్ష్మీ, మండల కో-ఆప్షన్ సభ్యులు హజీజ్, సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, రమేష్ రెడ్డి, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ఆదర్శంగా తెలంగాణ పోలీస్‌శాఖ

## -పోలీస్‌శాఖ నిర్వహించిన 2కె రన్ విజయవంతం



*మధిర,జూన్12(ప్రభాతవార్త)*

మధిర నియోజకవర్గ కేంద్రంలో పోలీస్‌శాఖ సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా నిర్వహించిన 2కె రన్ విజయవంతమైంది. పట్టణంలోని వైఎస్సార్ జంక్షన్ నుండి మధిర ట్యాంక్‌బండ్ వరకు చేపట్టిన ఈరన్‌ను జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలత ప్రారంభించారు. మధిర సిఐ ఒద్దేపల్లిమురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి మధిర జూనియర్ సివిల్‌జడ్జి టి.కార్తిక్‌రెడ్డి, తహశీల్దార్ జి.కృష్ణ,ఎంపిడివో ఎస్‌కె.సిలార్, కమీషనర్ ఎ.రమాదేవి నియోజకవర్గ పరిధిలోని మధిరటౌన్, మధిరరూరల్, ఎర్రుపాలెం, బోనకల్,చింతకాని,ముదిగొండ మండలాలకు చెందిన పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, కానిస్టేబుల్‌లు, ఎక్సైజ్,ఫైర్ శాఖలకు చెందిన కానిస్టేబుల్‌లు, యూత్,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు,పలువురు కౌన్సిలర్‌లు, రాజకీయపార్టీలకు చెందిన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. స్థానిక ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో రన్‌లో ప్రతిభకనబరిచిన కొండూరుచరణ్,శ్రీవాస్తవ్,పీట్లగోపి,మందామధుబాబులతో పాటు పలువురికి మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ 9ఏళ్ళకాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, నేరసంబంధ అంశాలలో పోలీస్‌శాఖ పనితీరు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకున్నదన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సెంట్రల్ మానిటరింగ్ సిష్టంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిప్రాంతాన్ని పర్యవేక్షిస్తూ నేరాలు,ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను కాపాడడంతో పాటు నేరస్తులను అదుపులోకి తీసుకుంటున్న పరిస్థితి తెలంగాణాలోనే ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజల సంరక్షణ,శాంతిభద్రతల పరిరక్షణలపై ప్రత్యేకదృష్టిసారించి ఫ్రెండ్లీపోలీసింగ్‌తో పోలీస్‌శాఖ సేవలను సామాన్యుడికి కూడా పారదర్శకంగా అందేందుకు కృషిచేసారన్నారు. మధిర నియోజకవర్గంలో పోలీస్‌శాఖ పనితీరుపై ప్రసంశలు కురిపించారు. జడ్జి కార్తికరెడ్డి మాట్లాడుతూ 2కె రన్ లాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతల పట్ల అవగాహనను కల్పించేందుకు దోహదపడతాయన్నారు.

# నడక అన్ని విధాల మేలు చేస్తుంది

*మహబూబాబాద్, జూన్12, (ప్రభాతవార్త)*





దైనందిన జీవితంలో నడకతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకొని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియం నుండి మదర్‌థెరిస్సా విగ్రహం వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణ సాధించేందుకు మనమందరం ఆరోగ్యవంతులుగా అన్నిరంగాలలో ఉన్న అన్నివర్గాల వారిని కలుపుకొనిపోయే విధంగా 2కె రన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు.

-ఎస్పి శరత్‌చంద్రపవార్ మాట్లాడుతూ: వ్యాయామం వలన ఉల్లాసంగా ఉంటామని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండి ఎక్కువకాలం మనుగడ సాధిస్తామన్నారు.

- ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ: ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో ప్రజలకు దగ్గరవడమే కాక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అందిస్తున్నామన్నారు. యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మానసికంగా, శారీరకంగా ఉత్తేజపరుస్తూ ఉండడం అభినందించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి అనిల్, క్రీడాకారుల అసోసియేషన్‌లు, పట్టణ, నియోజకవర్గ ప్రజలు, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

*మరిపెడ, జూన్12, (ప్రభాతవార్త)*



ప్రజల భాగస్వామ్యంతోనే సిఎం కేసీఆర్ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేశారని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో మున్సిపల్‌కేంద్రంలోని కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు 2కె రన్‌ను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం 500జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాలన్నీ అధ్వన్నంగా ఉండేవన్నారు. వికలాంగులకు రూ.వెయ్యి పెన్షన్ పెంచడం జరిగిందని గుర్తుచేశారు. బిసికులాలు ఆర్థికంగా ఎదిగేందుకు లక్ష రూపాయల రుణ సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారదరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, డిఎస్పి రఘు, సిఐ సాగర్, ఎస్సై పవన్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# దెందుకూరులో పర్యటించిన ఆర్డీవో

## -రహదారి సమస్యలపై రైతులతో కలిసి పరిశీలన



*మధిర,జూన్12(ప్రభాతవార్త)*

మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో సోమవారం ఖమ్మం ఆర్డీవో ఎంవి.రవీంద్రనాథ్ పర్యటించారు. గ్రామం శివారు మీదుగా ఉన్న సౌత్‌సెంట్రల్ రైల్వే కారిడార్ అప్,డౌన్‌లైన్ల ప్రాంతాల మీదుగా గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్ళేందుకు సరైన రహదారిమార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై గ్రామస్తులు,రైతులు రైతుబంధుజిల్లా బాధ్యుడు చుంచువిజయ్ ఆధ్వర్యంలో ఎంపినామానాగేశ్వరరావు,జిల్లాపరిషత్‌చైర్మన్ల దృష్టికి ఈసమస్యలను తీసుకువెళ్ళడం, వారు జిల్లా కలెక్టర్ విపిగౌతమ్‌ను సమస్యపై దృష్టిసారించాలని కోరడంతో స్పందించిన ఆయన ఆర్డీవోను క్షేత్రస్థాయి పరిశీలనచేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈమేరకు ఆర్డీవో సోమవారం గ్రామానికి చేరుకుని రైతులు,గ్రామస్తులు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలన చేసారు. ఈసమస్య పరిష్కారానికి కృషిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ జి.కృష్ణ,ఆర్ఐ రమాదేవి. సర్వేయర్ ఉషారాణి ఉన్నారు.

# రికార్డు ధర పలికిన మిర్చి

*మధిర,జూన్12(ప్రభాతవార్త)*



మధిర వ్యవసాయమార్కెట్ యార్డ్‌లో సోమవారం ప్రారంభమైన మిర్చికొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన పంటకు రికార్డు ధర పలికింది. క్వింటాకు రూ.25వేలుగా బయ్యర్లు కొనుగోలుకు సిద్ధపడడంతో రైతులు హర్షంవ్యక్తంచేసారు. కాగా సోమవారం నాడు కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేకశ్రేణి కార్యదర్శి సత్యనారాయణ(ఎఫ్‌ఎసి) ప్రారంభించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించారు. మధిర పరిసరప్రాంతాలకు చెందిన రైతాంగం పండించిన మిర్చిని స్థానికంగా ఉన్న కోల్డ్‌స్టోరేజీల్లో భద్రపర్చుకున్నారు. ఈకార్యక్రమంలో కోల్డ్‌స్టోరేజీల యాజమాన్య ప్రతినిధులు, మర్చంట్స్, ఎఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ప్రియురాలి ఆత్మహత్య

*కురవి, జూన్12, (ప్రభాతవార్త)*



ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని ప్రియురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం నేరడ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నేరడ గ్రామంలో నివాసం ఉండే సాతర్ల భవ్య(22), రుద్రారపు వినయ్(28) గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవలి కాలంలో వారి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో భవ్య వినయ్ ఇంటికి వెళ్లి నన్ను పెళ్లి చేసుకుంటావా లేదా ప్రశ్నించడంతో విషయం పెద్ద మనుషుల దాకా వెళ్లింది. దీంతో పెద్దమనుషులు రేపు మాట్లాడుదామని చెప్పి ఇరు కుటుంబాలను పంపించారు. క్షణికావేశానికి లోనైన యువతి ఆదివారం ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కోపోద్రిక్తులైన యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు యువకుని ఇంటిపై దాడిచేసి సామాగ్రిని ధ్వంసం చేశారని సమాచారం. మృతదేహంతో యువకుని ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. కూతురు మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.




# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

పాల్వంచ, జూన్ 12 - (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల/ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యాలయాల్లో తెంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాఠశాలలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా దమ్మపేట సహాయ గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలో గిరిజన విద్యాలయాల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. హెచ్ఎం చింత బుచ్చిరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,



బ్యాగులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నంద, బి.రమేష్, రామనాధం, వెంకటేశ్వర్లు, జ్యోతి లక్ష్మీ, సీహెచ్ మహాలక్ష్మీ, సమ్మయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంటీ బాలు తదితరులు పాల్గొన్నారు.

## నంది సేవా పురస్కార్ అవార్డు సొంతం చేసుకున్న చంద్రమౌళి

కొత్తగూడెం టౌన్, జూన్ 12 - (ప్రభాతవార్త):



స్థానిక ఏ పవర్‌హౌస్ బస్తీకి చెందిన, గత మూడు దశాబ్ద కాలాల నుంచి గిరిజన పేద దళిత బహుజన ఉమ్మడి జిల్లాల బాధితులకు నేను సైతం అంటూ చేస్తున్న సేవలు సహాయ సహకారాలు గుర్తించి ఏపీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ చైర్మన్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు నంది సేవా పురస్కార్ అవార్డు ప్రదానం చేసి నంది అవార్డు గ్రహీతగా బిరుదునందించి వారి సేవలను కొనియాడారు. విజయవాడ తగారా మెమోరియల్ గ్రంథాలయం లైబ్రరీ కాకాని భవన్ ప్రాంగణంలో ఈ శుభ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు బారిస్టర్ అప్పయ్య, షేక్ సద్దాం హుస్సేన్, శశికిరణ్, రాజా, నాని, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు

చండ్రుగొండ, జూన్ 12 - (ప్రభాతవార్త):



మండలంలోని విత్తన దుకాణాలను సోమవారం వ్యవసాయ అధికారులు టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేసింది. వ్యవసాయ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏడీఏ లాల్‌చంద్, టెక్నికల్ ఏవో దీపక్ ఆనంద్, వ్యవసాయ ఏడీఏ అఫ్జల్‌బేగం, స్థానిక ఏవో వినయ్‌లు విత్తన దుకాణాల్లోని దస్త్రాలను పరిశీలించారు. ఎంత ఉన్నాయో ఏ ధరకు విత్తనాలు విక్రయిస్తున్నారో అధికారుల బృందం స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్‌పీ ధరలకే విత్తనాలు విక్రయించాలని, అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ప్రెసిడెంట్‌గా గుత్తుల

కొత్తగూడెం టౌన్, జూన్ 12 - (ప్రభాతవార్త):

స్థానిక మేదరబస్తీలోని అంకినీడు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా గవర్నర్ లయన్స్ క్లబ్ వి.శివప్రసాద్ ఆధ్వర్యంలో లయన్ గుత్తుల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం క్లబ్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా మూడ్ బానోత్ సక్రు, కోశాధికారిగా లయన్ మూడ్ బాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మల్టీపుల్ చైర్మన్ (ఎలక్ట్) లయన్ తీగల మోహన్‌రావు మాట్లాడుతూ... మిలీనియం క్లబ్ మున్ముందు ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్టీపుల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ అమృతపల్లి కోటేశ్వరరావు, ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు లయన్ గోపాలరెడినడ, బాలయ్య, దారా కృష్ణారావు, సత్యనారాయణ, రాయల శాంతయ్య, జేబీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెంగెర్ల మల్లయ్య జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, జూన్ 12 - (ప్రభాతవార్త):



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య జన్మదిన వేడుకలను రామవరంలోని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని కేక్ కట్ చేశారు. మల్లన్న టీబీజీకేఎస్‌కు ఎనలేని సేవలు చేశారని, టీబీజీకేఎస్ గెలవడానికి వారి కృషి, సహాయ సహకారాలు అందించడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీబీజీకేఎస్ యూనియన్‌ను గెలిపించే బాధ్యత మల్లన్నపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, విప్లవ్, గడప రాజయ్య, చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, చెరిపల్లి నాగరాజు, నటరాజ్, హానోక్ రాజు, భాస్కర్, తాండ్ర నాగబాబు, జి.శ్రీనివాస్, పీఆర్‌సీ రెడ్డి, ఎండీ రహీం, ఖాజా పాషా, నాగుల శంకర్, ఎండీ అన్వర్, కట్ల శ్రీనివాస్, సంపత్, హనీఫ్, గిరిబాబు, భానుకమల్, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, శ్రీనివాస్, సుబ్బారావు, దేవదానం, ప్రభాకర్, అఖిల్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాసా హన్మంతరావు**

కొత్తగూడెం టౌన్, జూన్ 12 - (ప్రభాతవార్త):



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 నియోజకవర్గాల్లో మూడు అసెంబ్లీ స్థానాలు మాత్రమే జనరల్ అయ్యాయని, వాటిలో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలు ఏ పార్టీవరైనా సంపన్న వర్గాలు, అల్ప సంఖ్యాక వర్గాలు అయిన ఓసీ కులాల వారికి మాత్రమే కేటాయిస్తున్నారని మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసా హన్మంతరావు అన్నారు. ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సుమారు 60 శాతం ఉన్న బీసీ కులస్తులకు అప్పుడప్పుడు ఒక్క కొత్తగూడెం నియోజకవర్గానికి మాత్రమే అవకాశం ఇస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. లింగాల గోపాలకృష్ణయ్య, మహాలక్ష్మీ సత్యనారాయణ, వల్లాల ప్రసాదరావు, బాలిశెట్టి సుందర్‌రాజ్ బండారి రుక్మాంగధర్‌రావు, మాదాసు కృష్ణయ్య, మత్తి నాగేశ్వరరావు, బండ్ల నకుల్, కోళ్ల నర్సయ్య, కందుకూరి గణేష్, సైండ్ల రాజు, గాజుల శ్రీనివాస్, కుంట రవి, సుంకు సత్యనారాయణ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా తోట కోటేశ్వర్

కాటారం, జూన్ 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా నవభూమి రిపోర్టర్ తోట కోటేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఐజేయూ ద్వితీయ మహాసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈమేరకు కాటారం మండలకేంద్రమైన గారేపల్లి గ్రామానికి చెందిన తోట కోటేశ్వర్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా కోటేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుంచి డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :

నేటి నుంచి జూలై 14వ తేదీవరకు కేయూ పరిధిలో డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు రెండు సెషన్‌లలో, మొదటి సెషన్ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల మధ్య, రెండవ సెషన్ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల మధ్య నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లోని 131పరీక్షా కేంద్రాల్లో, 1,81,286మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు, దీనికి సంబంధించిన ఏర్పాట్లు అన్ని చేసినట్లు, వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో కూడ చూడవచ్చు అని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సమ్మెనోటీస్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలని చెప్పి సోమవారం కేయూ రిజిష్టర్ అయిన ప్రొ.టి.శ్రీనివాసరావుకు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ నుంచి సమ్మెనోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, జేఏసీ నాయకులు జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్‌ఖ్లెస్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి సన్మానం

భూపాలపల్లి, జూన్12, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీపీ 02 ఫిట్ ఇంజనీర్‌గా పనిచేసి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళుతున్న యాదయ్యను సోమవారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏరియా యాక్టింగ్ జీఎం కవీంద్ర శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సింగరేణి అధికారులు రామలింగం, జోతి, ఎన్‌వీరావు, జివిఎల్ ప్రసాద్, అజ్మీర తుకారాం, రామకృష్ణారెడ్డి, రాజగోపాల్, బి కృష్ణప్రసాద్, డాక్టర్ పద్మజ, రజనీ, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు నివారించాలి

**- విసనకర్రలతో వినూత్న నిరసన**

**- కొత్తగూడెంలో 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మించాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, జూన్ 12 - (ప్రభాతవార్త):* జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్తగూడెంలో 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మించి విద్యుత్ కోతలను నివారించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి భజనమందిర్ రోడ్‌లో ఉన్న విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. విసనకర్రలతో గాలి విసురుకుంటూ వినూత్న నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తరచూ విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, రెండు రోజులుగా రాత్రి సమయంలో ఇష్టారీతిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, ఒకవైపు సింగరేణి, మరోవైపు కేటీపీఎస్‌థర్మల్ ప్లాంట్ ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంలోని ప్రజలకు కరెంట్ కోతలు విధించడం సమంజసం కాదని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సబ్ స్టేషన్‌ను నిర్మించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, శంకర్, శారద, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనీఫాం పంపిణీ

*జూలూరుపాడు, జూన్ 12 - (ప్రభాతవార్త):*



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనీఫాం పంపిణీ చేసినట్లు ఎంఈవో వెంకట్ తెలిపారు. పెండ్యాల భాగ్య మెమోరియల్ ప్రాథమిక పాఠశాల పాపకొల్లు హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఈవో చేతుల మీదుగా వీటిని అందించారు. మండల వ్యాప్తంగా హాజరైన 900 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు ధరావత్ భాస్కర్, సీతారాములు, బాబులాల్, హరిలాల్, నాగేశ్వరరావు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 12 - (ప్రభాతవార్త):* మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనీఫాంను ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ పంపిణీ చేశారు. తొలిరోజు విద్యార్థులకు పాఠశాలకు నూతన యూనీఫాంతో హాజరయ్యారు. వారికి హెచ్ఎం పువ్వు ఇచ్చి స్వాగతం పలికారు.

## 80 ఏళ్లుగా సాగుచేస్తున్నాం...

**భూములకు పోడు సర్వే పట్టాలు వెంటనే ఇవ్వండి**

*ములకలపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త) :* గత 80 ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటున్నామని, ఆ భూములకు పోడు సర్వే చేపట్టి వెంటనే పట్టాలు ఇవ్వాలని రాచన్నగూడెం గ్రామస్థులు అటవీశాఖ అధికారులను కోరారు. సోమవారం ఈ మేరకు అటవీశాఖ అధికారి రవికిరణ్‌కు వినతిపత్రం ఇచ్చారు. మా తాతల కాలం నుంచి సర్వేనెంబరు 116/1 విస్తీర్ణం 586 ఎకరాలు సాగుచేసుకుంటున్న భూములకు ప్రభుత్వం నేటికీ హక్కులు కల్పించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను అమాయకులను చేసి పోడు భూములకు సర్వే నిర్వహించకుండా సాగులో ఉన్న సమయంలో లాక్కోవడం ఏమిటనని ప్రశ్నించారు. తక్షణమే సాగుచేసుకుంటున్న భూములకు సర్వే చేపట్టి హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైటి పొట్టి, కల్లూరు బజారమ్మ, కట్టం రాములు, బొగ్గం బాలమ్మ, కట్ట వెంకటేశ్వరరావు, బొగ్గం రాజులు, సాయం బజార్, వగ్గెల ముత్యాలు, నాగమణి, కుంజా సుజాత, పొడియం గోపి, సోయం రాముడు, పొడియం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

*కొత్తగూడెం టౌన్, జూన్ 12 - (ప్రభాతవార్త):* పట్టణంలోని పాత కొత్తగూడెం శ్రీరామచంద్ర ఉన్నత పాఠశాల బ్రాంచ్ 1997-98లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం డీకొండ రవికుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఇప్పుడున్న డిజిటల్ యుగంలో ఎవరికీ వారు తమ ఉద్యోగరీత్యా ఎంతబిజీగా ఉన్న కూడా తన చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకుంటూ, ఆడుకుంటూ గత జ్ఞాపకాలను నెమరువేసుకోవడానికి తీపి జ్ఞాపకాలను మనస్సు నిండా దాచుకోవడానికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాల నుంచి రావడం వీటికి నిదర్శనం 25 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి



స్నేహితులలో కలుస్తుంటే వారి ముఖంలో ఎకనకడలేని ఆనందం, ఆప్యాయత కనిపించిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమకి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువలతో సత్కరించి జ్ఞాపికలను ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మానంద రావు, రాజేశ్వ రి, శ్రీనివాసరావు, చారి, శర్మ, వెంకటప్పయ్య, విద్యార్థులు రవికుమార్, మహేంద్ర వర్మ, రాంమోహన్, శేఖర్, కే.శేఖర్, రవి, కల్యాణ్, గౌడ్, ప్రవీణ్, రాము, సుధాకర్, చిరంజీవి, వెంకటేష్, పద్మ, అన్నపూర్ణ, రజిని, సుజాత, లక్ష్మీ, రాజేశ్వరి, సునీత, సరోజ పాల్గొన్నారు.




## కుల, ఆదాయ ధృవపత్రాలు అందించాలి

*ములకలపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త) :*



తెలంగాణ ప్రభుత్వం బీసీ రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానించిందని, ఈనెల 20 ఆఖరు తేదీ కావడంతో కుల, ఆదాయ ధృవపత్రాలు వెంటనే ఇప్పించాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సోమవారం సంఘ బాధ్యులు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ శేషగిరిరావు వెంటనే సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధరచారి, నర్సింహాచారి, మోహనరావు, ఇనుకుర్తి రాము, లక్ష్మణాచారి, శ్రీను తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## అట్టహాసంగా అంకమ్మతల్లి కొలుపుజాతర

*సుజాతనగర్, జూన్ 12 - (ప్రభాతవార్త):*



మండలంలోని రాఘవాపురం గ్రామంలో కొలువై ఉన్న అంకమ్మతల్లి జాతర చివరిరోజు పూజలో టీపీసీసీ మెంబర్ నాగా సీతారా ములు పాల్గొన్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే వేడుకల్లో భాగంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అంకమ్మ తల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, లోసెట్టి నాగార్జున, గుండేటి వెంకటరాములు, ఎస్టీ సెల్ నాయకులు గరిక జయరాజు, చిమట చంద్రయ్య, బాలు, నాగేశ్వరరావు, బాలు, సత్యనారాయణ, యువజన నాయకులు తెల్లబోయిన కవిన్, గణేష్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికనేత కొర్రా వెంకట్ ఆకస్మిక మృతికి కొత్వాల సంతాపం

*పాల్వంచ, జూన్ 12 - (ప్రభాతవార్త):* పాల్వంచ కేటీపీఎస్ కార్మిక నాయకుడు కొర్రా వెంకట్ గుండెపోటుతో హైదరాబాద్‌లో మరణించారు. ఆదివారం రాత్రి స్థానిక గోవర్ధనగిరి కాలనీలోని ఆయన నివాసంలో భౌతిక కాయానికి కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, కార్మికులకు సంతాపం తెలిపారు. వెంకట్ మృతి కార్మికలోకానికి తీరని లోటని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల చేసిన కృషిని కొనియాడారు.



# తెలంగాణ 2కే రన్ విజయవంతం

**- సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్**

**- పాల్గొన్న జిల్లా జడ్జి పాటిల్ వసంత్, కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీలు**

**- 2కే రన్‌లో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్పీ**



*కొత్తగూడెం క్రైం, జూన్ 12 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది



ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భద్రాచలం, మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లెందు, కొత్తగూడెం పట్టణాల్లో తెలంగాణ 2కే రన్‌ను నిర్వహించడం జరిగింది. అన్ని చోట్ల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగూడెం పట్టణంలో లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించిన 2కే రన్‌లో భారీ సంఖనయలో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, ప్రకాశం స్టేడియం వద్ద 2కే రన్ ముగిసిన అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కే రన్‌లో స్వచనచందంగా పాల్గొన్న స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు యువతీ యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సాధించిన అభివృద్ధిని దశదిశలా చాటేలా ఏర్పాటు చేసుకుంటున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములవుతూ విజయవంతం చేస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు రక్షణగా నిలుస్తున్న తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలుస్తున్నారంటే ప్రభుత్వం పోలీసులకు ఇచ్చిన ప్రాధాన్యత కారణంగానే అని తెలిపారు.



ప్రజలకు రక్షణగా నిలుస్తున్న పోలీస్ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలుస్తున్నారంటే ప్రభుత్వం పోలీసులకు ఇచ్చిన ప్రాధాన్యత కారణంగానే అని తెలిపారు. అనంతరం గాలిలోకి బెలూన్ వదిలేసి జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం గుడిపాడుకు చెందిన సోడె చుక్కమ్మ,



ఇల్లెందు మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన రామటెంకి అశోక్‌కుమార్, టేకులపల్లి మండలం కొత్తతండాకు చెందిన బానోత్ రమేష్‌బాబు, దమ్మపేట మండలం జమేదార్ బంజరకు చెందిన కుంజా వెంకటేశ్వరరావు, పాతగుండాలపాడు గ్రామానికి చెందిన ప్రజలు కలెక్టర్‌ను కలిసి తమ విజ్ఞప్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీతమ్మసాగర్ సర్వేను అడ్డుకున్న రైతాంగం

**-నష్టపరిహారం పెంచిన తరువాతనే సర్వే నిర్వహించాలని అధికారులను నిలదీత**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

శ్రీరామసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రెండవ సర్వే నిర్వహించడానికి వచ్చిన దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులను నిర్వాసిత రైతాంగం సర్వే పనులను సోమవారం



అడ్డుకున్నారు. నిర్వాసిత రైతాంగం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో సర్వే పనులను నిర్వహించడానికి వచ్చిన దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, రెవెన్యూ సిబ్బందిని నిలదీసారు. ఎన్నో సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని జీవిస్తున్న రైతాంగానికి తక్కువ నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం చూస్తుందని, రెండవ సర్వేలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ఎకరానికి రూ. 30లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. పర్ణశాల ఉపసర్పంచ్ ఖాదర్‌బాబు, పీసా కమిటీ కార్యదర్శి వాగే రాజేశ్వరి, కారం నవీన్, సకినం కృష్ణమూర్తి, సమ్మక్క, నానమ్మ, పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి



మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఈనెల 15న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం నందు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, ములుగు కన్వీనర్ బలరాం, ఉప్పల్ ఇన్చార్జి తిరుపతి రెడ్డి, కొత్త సురేందర్, రఘు హాజరై, వారు మాట్లాడుతూ.. ఈనెల 15వ తారీఖున ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి ప్రత్యేక చాపర్‌లో భద్రాచలంలోని సీతారామచంద్రస్వామివారిని దర్శించుకోనున్నారు. నియోజకవర్గం నుంచి 15 బస్సులు, కారులు ద్వారా ఖమ్మం సభకు రావలసిందిగా వారు కోరడమైనది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపి ఎక్కడ ఉన్నది అనే వారికి కనువిందు కలిగించే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్ సుదర్శన్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, మండల అధ్యక్షులు అన్నం హరీష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుర్రముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టర్‌చే పుస్తకావిష్కరణ



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తు నిపుణులు, సివిల్ ఇంజనీర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అయిన ఇటికాల భాస్కర్ రచించిన భాస్కరాలు అనే పుస్కకాన్ని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆవిష్కరించారు. సోమవారం తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన స్టాల్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుక్ స్టాల్స్‌ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుక్ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రమోహన్, ప్రసేన్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌళిక వసతులు కల్పించాలి -పీడీఎస్‌యూ

**-ప్రభుత్వ విద్యా సంస్థలలో కూలింగ్ వాటర్ ఏర్పాటు చేయాలి**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక వసతులు కల్పించాలని పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థలలో కూలింగ్ వాటర్‌ను ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.మస్తాన్ మాట్లాడుతూ .. జూన్ 12వ తారీఖు నుండి విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని సకాలంలో టెక్స్ట్ బుక్స్ అందించాలని బుక్స్ అందించాలని పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటూ కోట్ల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌళిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతుంటే కంటికి కనపడకుండా ఉన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టులు భార్తీ చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో కూలింగ్ వాటర్ విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అద్దె భవనాలతో నడుపుతున్న హస్టల్‌కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అందరికి ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, అధిక ఫీసులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ విద్యాసంస్థలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించని ఎడల పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు గోపి, ఆర్కే సాగర్, రవికుమార్, మణికంఠ పాల్గొన్నారు.

### పాఠశాలలకు వచ్చే విద్యార్థుల

# మానసిక స్థితిగతులను గమనించాలి

**-అవసరమైతే వారికి వైద్య పరీక్షలు చేయించాలి**

**-ఐటిడీప ఏపీవో డేవిడ్‌రాజ్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ శాఖ గురుకులం, ఆశ్రమ పాఠశాలలు ప్రారంభమవుతున్నందున పాఠశాలకు వచ్చే విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను గమనించి పాఠశాలల్లో చేర్చుకోవాలని, అవసరమైతే వారికి వైద్య పరీక్షలు చేయించాలని, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్సిఓ(గురుకులం) డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అధికారిక పనులపై వెళ్లినందున వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు గురుకులం, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, ట్రైకర్ ద్వారా సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇప్పించడం కొరకు, రైతుబంధు రుణాల కొరకు, కళ్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన దరఖాస్తులన్నీ ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆన్లైన్ ద్వారా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం డిఎం జిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డీఎస్ఓ ప్రభాకర్‌రావు, ఏటీడీఓ నర్సింగరావు, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం పర్యవేక్షకుడు కృష్ణార్జునరావ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, హెచ్ఈఓ దుర్గయ్య, జేడీఎం హరికృష్ణ, వివిధ శాఖల సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో కవి సత్యనారాయణకు సత్కారం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



ఆదివారం రాత్రి ఖమ్మం లకారం ట్యాంకు బండుపై ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కవి సమ్మేళనంలో తెలంగాణ సాధన అమరుల త్యాగాలు గత తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలన పాలనలో ప్రగతిని కవి బుక్కా సత్యనారాయణ ఆలపించి అధికారులు ప్రశంసలు పొంది జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి, పర్యాటక అభివృద్ధి అధికారులచే నగదు ఘన సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు సాధనాల వెంకట స్వామి నాయకుడు, ప్రజాకవి లెనిన్, శ్రీనివాస్, రెంటాల చిన్న హుస్సేన్, శైలజ, భారతి, వసంత, పుల్లయ్య, శంకర్‌రెడ్డి, కాంతేశ్వరరావు, తదితరులు సత్యనారాయణను అభినందించారు.

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలి

**-భద్రాచలం ఐటిడిప డీడీ డేవిడ్‌రాజ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
విద్యాసంవత్సరం ప్రారంభం అయిన దృష్ట్యా భద్రాచలం ఐటిడిప



పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు సంఖ్య పెంచాలని ఐటిడిప డీడీ డేవిడ్‌రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలం పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి మాట్లాడుతూ .. విద్యార్థులు పూర్తి స్థాయిలో త్వరిత గతిన పాఠశాలకు వచ్చేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, 10వ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, తగు సూచనలు, సలహాలను ఉపాధ్యాయులకు అందించారు. సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు హాల్ టిక్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మడకం మోతీరు, కారం సర్వేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటిఐలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశాల కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ఆశ్రమ ప్రాథమిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఐటిఐ, కృష్ణాసాగర్‌లో ఎలక్ట్రీషియన్ 20, ఎలక్ట్రానిక్ మెకానిక్ 24, ఇన్స్రుమెంట్ మెకానిక్ 24, పిట్టర్ 20, మెకానిక్ మోటార్ వెహికల్ 24, కోప 48 సీట్లు కలవని ఆయన అన్నారు. అభ్యర్థులు పదో తరగతి పాస్ అయి 1 ఆగస్టు 2023 నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని అన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ వెబ్సైట్ నుండి ధృవీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకుని ఈనెల 19వ తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.




# వేసవి సెలవులు మరో వారం రోజులు పొడగించాలి

## -టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య శంకర్‌నాయక్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:*




రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉండి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో వేసవి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం మరో వారం రోజులు పొడగించాలని టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య శంకర్‌నాయక్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జడ్పీ కో-ఎడ్యూకేషన్ పాఠశాలలో ఆ యూనియన్ మండల శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో ఎండ తీవ్రత, ఉక్కపోత, వడగాల్పులు వీస్తున్నందున నేపథ్యంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పాఠశాలల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వారం రోజులు సెలవులు పొడగించని పక్షంలో పాఠశాలలను ఒంటి పూట నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బానోతు మధుకర్, బానోతు రమేష్, భూక్య హత్తిరాం, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కాలిన కుటుంబానికి పొంగులేటి ఆత్మీయకమిటి చేయూత

*అశ్వాపురం,జూన్12,ప్రభాతవార్త.*

గ్యాస్ సిలిండర్‌పేలి పసుల రాములు పూరిల్లు దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి మొండికుంటలో జరిగింది.బాధిత కుటుంబసభ్యులు ప్రత్యక్షసాక్షుల కథనంమేరకు రాత్రి 9గంటల సమయంలో పెద్దశబ్దంతో పాటు మంటలు వ్యాపించడంతో చుట్టుప్రక్కల వారంతా భయభ్రాంతులకు గురయ్యారు.గ్యాస్ సిలిండర్ ముక్కలు వంద మీటర్ల దూరం వరకు ఎగిరిపడినా అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి హాని జరుగలేదు. యువకులు, గ్రామస్తులు అప్రమత్తమై మంటలను అదుపుచేశాక ఫైరింజన్ రావడంతో యువకులు అసహనానికి గురయ్యారు.సోమవారం పొంగులేటి ఆత్మీయకమిటి సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,సభ్యులు కందిమళ్ళ రాంరెడ్డి,పులసాని రాంరెడ్డి,రణబోతుల రాంరెడ్డి,తునికేసి సురేందర్‌రెడ్డి,కొమరం శ్రీను,కొంపెల్లి భార్గవ్‌రెడ్డి,శివ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి పరిసర గ్రామాల ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస కుటుంబాల యువతకు, సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలకు ఆఫ్ లోడింగ్ ఏజెన్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు.



ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేకంగా ఓసీల్లో డంపర్ ఆపరేటర్లుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శిక్షణకు ఒక్క త్రైమాసికంలో 50 మంది అభ్యర్థులతో ఒక బ్యాచ్‌కు ప్రాథమిక శిక్షణ తరగతులు నిర్వహించబడతాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నమూన ఫారమ్‌ను పైలట్ కాలనీలోని ఎంవీటీసీ కార్యాలయం నందు తీసుకుని ఈ నెల 15లోపు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అత్యంత ఉత్సాహంగా 2కే రన్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:*

మణుగూరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా 2కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో పోలీసు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఈ రన్‌లో






ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత మణుగూరు ఏరియా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపు వద్ద మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు జెండా ఊపి రన్ ప్రారంభించారు. అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పూలమార్కెట్ గుండా సురక్షా బస్టాండ్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీఐలు ముత్యం రమేష్, బి.రాజగోపాల్, జి.శ్రీనివాస్, ఎస్సైలు రాజ్‌కుమార్, పురుషోత్తం, సంతోష్, రమేష్, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# బీసీల లక్షరూపాయల పథకం గీత కార్మికులకు వర్తింపజేయాలి

*అశ్వాపురం,జూన్12,ప్రభాతవార్త.*



రాష్ట్రప్రభుత్వం బీసీ చేతివృత్తిదారులకు ప్రవేశపెట్టిన లక్ష రూపాయల పథకాన్ని కల్లుగీత కార్మికులకు వర్తింపజేయాలని గీత కార్మికసంఘం మండల అధ్యక్షుడు అండెం గంగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికులు నిత్యం అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, బీసీలోని మిగతా చేతివృత్తుల వారికిచ్చినట్లే లక్ష రూపాయలు కల్లుగీత కార్మికులకు వర్తింపజేసి ఆదుకోవాలని కోరారు.ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి మరణిస్తే ఐదులక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించాలని,ఏజెన్సీ ప్రాంత గీత కార్మికులకు సొసైటీ హక్కులు కల్పించాలని కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ నాయకులు

*అశ్వాపురం,జూన్12,ప్రభాతవార్త.*

ప్రమాదవశాత్తు ఇండ్లు కాలిపోయిన కొమ్ముగూడెంలోని పాపారావు, సాంబయ్య మరియు మొండికుంటలో పసుల రాములు కుటుంబ సభ్యులను, ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన చవిటిగూడెంకు చెందిన భూక్యా నాగేశ్వరరావు, గొల్లగూడెం పంచాయతీలోని కన్నెగంటి అశోక్ కుటుంబసభ్యులను సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేను సైతం సోషల్ రెస్పాన్స్‌బిలిటి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తార ప్రసాద్ పరామర్శించి వారికి 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,మండల కార్యదర్శి కోలా బాస్కర్, డాక్టర్ ఇ వెంకటేష్, మణుగూరు మండల కార్యదర్శులు పల్లపు కిషోర్‌కుమార్,పట్టా బిక్షపతి, కనకరావు, తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెంలో బిఎస్‌ఎన్‌ఎల్ సేవలకు అంతరాయం

## 3రోజలుగా కాల్స్,ఇంటర్నెట్ సేవలు రావడం లేదంటున్న యూజర్లు

*కరకగూడెం,భాతవార్త:*

కరకగూడెం మండలంలో బిఎస్‌ఎన్‌ఎల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది.దీంతో వినియోగదారలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్‌కు సంభందించిన ప్రధాన కేబుల్.ఏడూళ్లబయ్యారం నుంచి కరకగూడెం వరకు రహదారి వెంబడి ఉంది.గత 3రోజుల క్రితం ఏడూళ్లబయ్యారం సమీపంలో బిఎస్‌ఎన్‌ఎల్ కేబుల్స్ జంక్షన్ బాక్సులో మాడ్యుల్స్‌కాలిపోయి ఇద్యుత్ వైర్లుకూడా కాలిపోయాయి.దీంతో కరకగూడెం వరకు ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ ఇంటర్నెట్ వినియోగ దారులకు సేవలు నిలిచిపోయాయి,3రోజులుగా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో వందలాది మంది వినియోగదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.అలాగే ఈ లైన్‌కు అనుసంధానమై ఉన్న కరకగూడెం మండలంలోని బిఎస్‌ఎన్‌ల్ టవర్‌కు సిగ్నల్ నిలిచిపోవడంతో ఆ చుట్టపక్కల ప్రంతాల్లోని బిఎస్‌ఎన్‌ఎల్ సిమ్ వినియోగదారులు కూడా ఇక్కట్లకు గురి అవుతున్నారు.లైన్ కట్ అయిన ప్రాంతాన్ని గుర్తించి బిఎస్‌ఎన్‌ఎల్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.ఆదివారం మధ్యహ్నం వరకు సమస్యను పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు.కానీ నేటి వరకు సమస్యను పరిష్కరించ లేదు.వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కార్యాలయాల ఉద్యోగులు,ఇంటర్నెట్ వినియోగ దారులు కోరుతన్నారు.



# తెలంగాణలో పోలీసుల పాత్ర గొప్పది

**- ఇల్లెందులో 2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే- తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే**









**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణలో పోలీసుల పాత్ర చాల గొప్పదని దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇల్లెందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం 2కె రన్‌ను ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత పోలీసులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలని కోరారు. 2కె రన్‌ను పట్టణంలోని గోవింద్ సెంటర్లో ప్రారంభించగా, కొత్తబస్టాండ్, బుగ్గవాగు, పాతబస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్‌కు చేరింది. అనంతరం జగదాంబ సెంటర్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాల్గొన్న యువతకు, నాయకులకు, అధికారులకు, మీడియా మిత్రులకు ఎమ్మెల్యే హరిప్రియ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద జాతీయ జెండాను కూడా 2కె రన్‌లో ప్రదర్శించారు. కార్యక్రమం ఇల్లెందు డీఎస్‌పి ఎస్‌వి రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జెడ్పీ సీఈవో విద్యాలత, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఇల్లెందు సీఐ టి.కరుణాకర్, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, గుండాల సీఐ రవీందర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, టేకులపల్లి ఎస్ఐ రమణారెడ్డి, మైనార్టి పాఠశాల ప్రిన్సిపలాల్ కృష్ణ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, కౌన్సిలర్లు వార రవి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజాం, తోట లలిత శారద, సామల మాధవి, జేకే శ్రీను, చీమల సుజాత, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్, వాంకుడోత్ తార, నాయకులు సిలివేరి సత్యనారాయణ, కనగాల పేరయ్య, పరుచూరి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ప్రమోద్, యలమద్ది రవి, ఖమ్మంపాటి రేణుక, తాండ్ర నాగరాజు, ఘాజి, ఇల్లెందు సబ్ డివిజన్ పోలీసులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# స్టేషన్ బస్తీలోని నివాస గృహాలను క్రమబద్ధీకరించాలని వినతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో నిర్మించుకున్న నివాస గృహాలకు జీవో నెంబర్ 76ను అనుసరించి క్రమబద్దీకరించి పట్టాలు మంజూరి చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సోమవారం వినతి పత్రం అందజేశారు. స్టేషన్ బస్తీలోని ప్రజలు క్రమబద్దీకరణకు మూడు పర్యాయాలు రెవిన్యూశాఖకు దరఖాస్తులు చేసుకోగా తిరస్కరించారని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరు సుమారుగా రూ.10 వేల వరకు డీడీల రూపంలో ఖర్చు చేసి చెల్లించారని వివరించారు. అయినా ఫలితం దక్కలేదని, మరల మరోసారి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30 వరకు అవకాశం కల్పించినందున ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచన మేరకు సింగరేణి రెవిన్యూ ఉమ్మడి సర్వే పూర్తయినందున సాధ్యమైనంత త్వరగా సింగరేణి ఆధీనంలో ఉన్న స్టేషన్ బస్తీ పరిధిలోని నివాస ప్రాంతాలను రెవిన్యూకు బదలాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వారం రోజులలోపు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారని, గతంలో క్రమబద్దీకరణకు కట్టిన రుసుమును కూడా దరఖాస్తుదారులకు చెల్లించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 4వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్, సూర్యనారాయణ, వీర్ల శ్రీను, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 14నుండి పోలీస్ ఉద్యోగాల సర్టిఫికెట్ వెరిఫికేషన్

**మహబూబాబాద్, జూన్12, ప్రభాతవార్త**

పోలీస్ ఉద్యోగాల కోసం రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 14 నుండి 26వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పి శరత్‌చంద్రపవార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7034మంది ఉద్యోగార్థుల యొక్క సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రతిరోజు 600మందివి చేయడం జరుగుతుందన్నారు. వెరిఫికేషన్‌కు వచ్చే అభ్యర్థులు తమకు నిర్దేశించిన తేదీలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 9గంటలకు హాజరుకావాలని తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్స్ క్యాస్ట్, ఈడబ్ల్యూఎస్, ఏజెన్సి ఏరియా సర్టిఫికెట్, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్, ఆధార్‌కార్డు, పుట్టినరోజు సర్టిఫికెట్, లోకల్/నాన్‌లోకల్ రెసిడెన్షియల్ సర్టిఫికెట్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, ఎన్‌సిసి సర్టిఫికెట్స్, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని ఒరిజినల్స్‌తోపాటు జిరాక్స్ కాపిలను తీసుకురావాలన్నారు. అభ్యర్థులందరు సకాలంలో వచ్చి జిల్లా పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

## డోర్నకల్ ప్రజలే నా దేవుళ్ళు

**మరిపెడ, జూన్12, ప్రభాతవార్త**



డోర్నకల్ ప్రజలే నాదేవుళ్లు వీరికోసం గత 43ఏళ్లుగా క్షేత్రస్థాయిలో ఉండి సేవ చేస్తున్నానని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోఇన రూప్‌సింగ్ తండా, చావలతండా, వెంకంపాడు, పాంబండ తండా గ్రామాలలో పలు అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. డోర్నకల్ ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు. ప్రజల ఆశీర్వాదమే నా బలం అని, ప్రజలను ఓట్లు అడిగే హక్కు నా ఒక్కడికే ఉందన్నారు. వలసవచ్చి పోయేవారి మాటలు నమ్మొద్దన్నారు. ఉదయం పల్లుపల్లు వేసుకొని నా ఇంటికి వచ్చిన వారికి పనిచేసి పెట్టానని గుర్తుచేశారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణారాంబాబు పాల్గొన్నారు.




## వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్లకు శిక్షణ : జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనులు పరిసర ప్రాంతాల యువకులకు, భూనిర్వాసితులకు, ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ఓసీ విస్తరణ ప్రభావిత గ్రామాల యువకులకు హెవీ మోటార్ డ్రైవింగ్ (వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్)గా శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సోమవారం తెలిపారు. దరఖాస్తుకై కనీస అర్హతలు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలని, హెవీ గూడ్స్ వెహికిల్ లైసెన్స్ నందు మూడేళ్ల అనుభవం కలిగి ఉండాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లెందు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో సంబంధిత పత్రాల జిరాక్స్‌లు (విద్యార్హత, కుల ధృవీకరణ, వయస్సు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్స్) జోడించి ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని జీఎం సూచించారు.

## భట్టి విక్రమార్క పాదయాత్రలో పాల్గొన్న డాక్టర్ రవి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకుడు, మధిర శాసన సభ్యుడు, సీఎల్‌పి నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్రలో ఇల్లెందు కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జి.రవి పాల్గొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తయి 87 రోజులుగా నిర్విరామంగా, మండుటెండలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేయడం గొప్ప విషయమన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరణలో పాల్గొని పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు డాక్టర్ రవి తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాసరావు, పసిక తిరుమల్, రవి, వెంకటేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళల సంక్షేమ దినోత్సవం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళల సంక్షేమ దినోత్సవం, మహిళా ఉద్యోగులకు సన్మానం ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లెందు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా వాలంటీర్లు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కురవి, జూన్12, ప్రభాతవార్త**



గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన కురవిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రామునాయక్ కథనం ప్రకారం.. కురవి మండలకేంద్రంలోని నర్సరి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడన్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు కురవి పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు.




# ఉత్సాహంగా తెలంగాణ 2కె రన్

## జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది



ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకాగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో 2కెరన్‌ను జెండా ఊపి ప్రారంభించగా స్థానిక వ్యవసాయ కళాశాల వరకూ కార్యక్రమం జరిగింది. అనంతరం వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన సభలో శాంతికి చిహ్నంగా హాజరైన ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే పావురాలను



గాలిలోకి వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందినందున ఈ దశాబ్ది ఉత్సవాలను మనం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. తక్కువ కాలంలో అభివృద్ధి చెందిన రాష్ట్రం తెలంగాణ అని అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందని అన్నారు. అందరి ఐక్య మత్యానికి తెలంగాణ రన్ ప్రతీకగా



నిలుస్తుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. డిఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రన్ శాంతికి సూచన అని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. చివరగా జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరావు,



కళాశాల అసోసియేట్ డీన్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సిఐ బాలకృష్ణ, ఎస్ఐలు రాజేష్ కుమార్, రవి కుమార్, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, రావు జోగేశ్వరావు, పైడి వెంకటేశ్వరరావు, సోయం ప్రసాద్, దారా యుగంధర్, సత్యవరపు సంపూర్ణ, మందపాటి రాజమోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాషరావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షునిగా అబ్దుల్ హాకీం

*దమ్మపేట, జూన్ 12 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం దమ్మపేటలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర మాట్లాడుతూ రానున్న రోజుల్లో టిడిపిని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామానికి చెందిన అబ్దుల్‌హాకీంను





నియమించడం జరిగింది. ఈ సమావేశంలో దమ్మపేట మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీ పాషా, గడ్డిపాటి సత్యం, నాయుడు వీరాస్వామి, నాయుడు బాబూరావు, భోగి సత్యం, బాబూరావు, కణితి లక్ష్మణరావు, ధర్మారావు, లక్ష్మయ్య, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభను జయప్రదం చేయాలి


*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త):*



ఈనెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి బహిరంగ సభను జయప్రదం చేయాలని బన్న పాపయ్య గౌడ్, అందె బాబయ్య ముదిరాజ్‌లు కోరారు. సోమవారం నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాద్‌రావు నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను రెండుసార్లు మభ్యపెట్టారని మూడోసారి సైతం అధికారంలోకి రావడం కోసం ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారన్నారు. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యే ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ట వెంకటేష్, గొట్టిపూళ్ళ శ్రీనివాస్, పుష్కర్ కుమార్, ఉడతనేని వీశ్వేశ్వరరావు, బండారు చంద్రశేఖర్, నైనారపు రాజేష్, రాయుడు, ఆంజనేయులు, దాసరి వెంకన్న, కుమార్‌రాజా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త):*

నారాయణపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎస్ఐ రాజేష్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని కొంతసేపు వాలీబాల్ ఆడారు. యువత క్రీడల్లో కూడా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, ఆహ్లాదకర వాతావరణంలో పోటీలను నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, చిన్నంశెట్టి వెంకట నరసింహం, సర్పంచ్ కంగాల పరిమేష్, ఆకుల శ్రీను, చందా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

*దమ్మపేట, జూన్ 12 (ప్రభాతవార్త):*

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలు శాఖల అధికారులు గత మూడు నెలల్లో జరిగిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. పట్వారిగూడెం వైద్యశాఖ నివేదికను చదువుతుండగా జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు అడ్డుకొని వైద్యశాలకు మహిళ వస్తే ఎందుకు పట్టించుకోలేదని, కనీసం పరీక్షలు కూడా ఎందుకు నిర్వహించడం లేదని, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న బిసి కులవృత్తిదారులు రుణాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులస్థులకు లక్ష ఆర్థిక సహాయం



*దమ్మపేటరూరల్,జూన్ 12 (ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బిసి కులవృత్తి దారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన పరిమిత బిసి తెగలకు చెందినవారికే ఈ అవకాశం ఉంటుందని స్థానిక యంపిడివో సిహెచ్.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన వెల్లడించారు. యంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జడ్‌పిటిసి సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావులు పాల్గొన్నారు. అన్నిశాఖల అధికారులతో సమావేశం ఆద్యాంతం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని చేపడుతున్న, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కొనసాగించ బడినది. పశువైద్యులు మన్యం రమేష్‌బాబు తన నివేదికలను సమర్పిస్తూ అవసరమైన చోట పశువైద్య కేంద్రాలను నిర్మించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముందస్తుగా సీజనల్ వ్యాధులు పశువులకు సోకకుండా టీకాలు వేస్తూ గ్రామాలలో క్యాంపులు చేశామన్నారు. ఐటిడిఏ ఎఇ ప్రసాద్ తన నివేదికను సమర్పిస్తూ పలుచోట్ల పంచాయితీ భవన సముదాయలకు యంయల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు భూమిపూజ పనులు ఈ నెలలో చేపడుతున్నట్లు తెలిపారు. వాటితో పాటుగా పలు గ్రామాలకు బిటి రోడ్లు మంజూరు గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్‌లు, యంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల ధర్నా



*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త):*

పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు అనుబంధ మధ్యాహ్నభోజన కార్మికులు సోమవారం స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన రూ.2వేల జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగదుర్గ, యామిని, వెంకమ్మ, దేవి, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నియోజకవర్గ ఇంచార్జిగా రాము

*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త):*



జనసేన పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జిగా దేగల రాము నియామకం కాబడ్డారు. ఈ మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేతుల మీదుగా దేగల రాము సోమవారం నియామక పత్రాన్ని అందుకున్నారు.




# ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయాలి

## -కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కారేపల్లి (ప్రభాతవార్త), జూన్ 12



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యమని టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లిలో గల సినిమా హాల్ సెంటర్ సమీపంలో సోమవారం మండల కాంగ్రెస పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ నిర్వహించినపుడు విశేష స్పందన లభించిందన్నారు. గతంలో యుపిఎ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రామీణ స్థాయి నుండి ప్రచారం చేయాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ ఇంటింటికి కాంగ్రెస్‌పార్టీ ఉన్నతిని వివరించాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు నిరుద్యోగ భృతి,రూ. 500లకే గ్యాస్ సిలిండర్,మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, అమరవీరుల కుటుంబాలకు రూ. 25వేల పింఛన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కాంగ్రెస పార్టీ సమకూరుస్తుందన్నారు ఇటీవల జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయం మేరకు యూత్ రైతు డిక్లరేషన్‌లపై ఇంటింటికి కార్యకర్తలు, నాయకులు, ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ హీరాలాల్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాప్ టోనీ, ఎస్‌టి సెల్ నాయకులు భీముడు, సీనియర్ నాయకులు తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, రామారావు, పాటి నరసయ్య, చట్టు వీరభద్రం, కడియాల సుదాకర్, బిక్కు, రాందాస్, సేఠ్‌రాం, షబ్బీర్, వడ్డె అనంతయ్య, ఆవుల వెంకన్న, రంగయ్య, అప్పారావు, రఘు, కళ్యాణ్, మహిళా నాయకురాలు నాగవేణి, కుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ దిశగా మన కెసిఆర్ ప్రభుత్వం

## తెలంగాణ 2కే రన్‌లో ఎమ్మెల్యే రాములునాయక్

వైరా,జూన్12,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ, వైరా కమీషనరేట్ వారి వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాములునాయక్ హాజరై జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో ఆరోగ్యవంతమైన కార్యక్రమాలు చేపడుతూ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో ఉంచారని, ఆరోగ్య మహిళ, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఆరోగ్యకరమైన పథకాలు ప్రవేశపెట్టి చిన్న పిల్లలు దగ్గర నుంచి పెద్దవాళ్ళు, మహిళలు వరకు ఆరోగ్యంగా ఉండేవిధంగా చూస్తున్నారని, అదేవిధంగా ఇలాంటి పరుగు వలన యువకులు, పెద్దలు, చిన్నలు ప్రతిఒక్కరూ ఆరోగనయంగా ఉండటమే కాకుండా వారి యొక్క నిజ జీవితంలోకూ ఇది ఎంతగానో మేలు చేస్తుందని కొనియాడారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం ప్రతిఒక్కరిలో ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని నింపిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, కొణిజర్ల ఎస్సై శంకర్‌రావు, వైరా ఎస్సై వీరప్రసాద్, కారేపల్లి ఎస్సై, చింతకాని ఎస్సై, తల్లాడ ఎస్సై, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లు, ఆరోగ్యశాఖ, పోలీస్‌శాఖ, మున్సిపాల్‌శాఖ, రెవెన్యూశాఖ, వైరా పట్టణ పుర ప్రముఖులు, వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, వివిధ రకాల ప్రభుత్వ శాఖల వారు అధికారులు, లయన్స్ జిల్లా ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కోటయ్య, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేంద్రరావు, ఏపూరి రాజారావు, కట్టా కృష్ణార్జున్‌రావు, ఏడునూతల బుచ్చిరామారావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట పరిహారం పంపిణీలో అక్రమాలు-రైతులు నిరసన

వైరా,జూన్12,(ప్రభాతవార్త):



మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ప్రకటించింది. మార్చి చివరి వారంలో ఏప్రిల్, మొదటి రెండో వారంలో పంట నష్టంపై వ్యవసాయ అధికారులు సర్వే జరిపి సర్వే నెంబర్ రైతుల ఆధారంగా జాబితా తయారు చేసింది. వాస్తవ పంట నష్టపరిహారం జాబితాకు రైతులకు అందిన నష్టపరిహారంకు ఎలాంటి పొంతనలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం కొణిజర్ల మండలం చిన్నమునగాల రైతులు తామణ సాగు చేసి నష్టపోయిన విస్తీర్ణంకు తమ బ్యాంకు ఖాతాలో పరిహారం జమ కాలేదని సర్వే అధికారులు తమ పంట పరిశీలించి అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని ధృవీకరణ చేసి ఇప్పుడు వరకు జాబితా రైతులకు చూపించకుండా అరకొరగా నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి పూర్తిగా పంట నష్టపోయి ఉన్న రైతులకు నామమాత్రం పరిహారం అందించారని, దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వైరా డివిజన్‌లు, వ్యవసాయ అధికారి ఏడిఏ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సొసైటీ డైరెక్టర్లు సంక్రాంతి నర్సయ్య, పాపగంటి సుదర్శన్, తోట నాగేశ్వరావు, బాజోజు రమణ, తాతా నగేష్, చావా రవీంద్ర, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను నియంత్రించటంలో ప్రభుత్వం విఫలం



కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 12

వ్యవసాయ సీజన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలను నియంత్రించటంలో పూర్తిగా విఫలమయ్యారని ఎన్‌డి మండల కార్యదర్శి గుగులోతు తేజానాయక్ అన్నారు సోమవారం మండల తాహశీల్దార్ శ్రీనివాసరావును కలిసి పలు డిమాండ్లతో అఖిల భారత రైతు కూలి సంఘం తరపున వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల సబ్సిడిపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుని సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. ప్రవేటు దళారులు ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని బడ్జెట్‌లో సబ్సిడి అందించే నిధులను కేటాయించకపోవడం సిగ్గు చేటు అన్నారు రైతులకు ఒకే సారి ఋణమాఫీ చేసి కొత్త ఋణాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం అధ్యక్షులు రావుల నాగేశ్వరరావు, సత్తిరెడ్డి, దారావత్ సక్రునాయక్, రామదాస్, చిన్నా, దాసు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు

## పంటలు పండాలని ఆలయంలో పూజలు

కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 12



ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడులు రావాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో రైతులు ప్రత్యేక పూజలు చేసారు మృగశిర కార్తె తొలి సోమవారం కావటంతో రైతులు విత్తనాలు వేసుకునేందుకు వీలుగా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసారు ఆలయ పూజారి ఈశ్వరీ శాస్త్రివేదమంత్రాలతో సకాలంలో వర్షాలు కురవాలని పంటలు సమృద్ధి పండాలని శివలింగానికి ప్రత్యేక అభిషేకం చేసారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 12



సింగరేణి మండలం గేటుకారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గల విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌పార్మర్ చుట్టూ ఎలాంటి సంరక్షణా చర్యలు చేపట్టకపోవడంతో ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. ఈ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు పాఠశాల ఆవరణలో తిరుగుతుండటం, విద్యుత్‌వైర్లు కిందకు ఉండటం ఇబ్బందికరంగా ఉంది. ప్రమాదం జరిగిన తరువాత చర్యలు తీసుకునే కంటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి మార్చటం లేదా చుట్టూ వలయాకారంగా పెన్సింగ్ వైరు చేస్తే బాగుంటుంది. ఈ విషయమై విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలి

గార్ల, జూన్12 (ప్రభాతవార్త):

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు సాగించేందుకు సిద్ధంకావాలని పిడిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, సహాయకార్యదర్శి గౌనిభద్రయ్య, ఇరిరవి పిలుపునిచ్చారు. సోమవారం చాపలమార్కెట్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు.




# డబల్ బెడ్రూం ఇళ్ళకు పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వండి



పెనుబల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో నాలుగున్నర సంవత్సరాల క్రిందట డబుల్ బెడ్రుం ఇల్లు 40 మందికి ఇవ్వటం జరిగింది. కడు పేదలపై వారికి కనీస సౌకర్యాలు మర్చిపోయి, కనీసం వారు ఉంటే ఇళ్ళకు పొజిషన్ సర్టిఫికేట్లు కూడా ఇవ్వటంలో జాప్యం చేశారు. అనేక సార్లు అధికారులు కలిసిన నేడు ఇస్తాం.. రేపు ఇస్తాం.. అని వాయిదా వేసుకుంటూ నాలుగున్నర సంవత్సరాల కాలయాపన చేయటం జరిగిదని, తక్షణమే వారికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్వో కార్యాలయం ముందు మండాలపాడు డబల్‌బెడ్రూం ఇళ్ళకు సంబంధించిన 40 మంది పేదలు ధర్నా నిర్వహించి, పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వాలని నినాదాలు చేశారు. కరెంట్, మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి మంచినీరు అందించాలని వారు కోరారు. ఈ విషయమై తహశీల్దార్ స్పందిస్తూ రెండు రోజుల్లో పొజిషన్ సర్టిఫికేట్లు ఇస్తామన్నారు. హామి ఇచ్చిన మేరకు ధర్నా విరమించారు. ఎంపిడిఓ మహాలక్ష్మి మంచినీరు. కరెంట్ సమస్యను తక్షణమే పరిష్కరిస్తా చేస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే, అవసరమైతే టెంట్ వేసుకుని నిరాహారదీక్షలు కూర్చోవడానికి అయినా సిద్దమని, డబల్ బెడ్రూం వీళ్ళ దగ్గర పోవడానికి రహదారి మార్గం సరిగా లేదని తక్షణమే సిసి రోడ్డు మంజూరు చేయాలని, గ్రామ పంచాయితీ వారు అధికారులు పట్టించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు మిట్టపల్లి నాగమణి, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరావు, బలుసుపాటి మోహన్‌రావు, రావిలాల సాంబశివరావు, జి. అశోక్, జి. వెంకటమ్మ, గడ్డం మల్లేశ్వరి, బి. నాగమణి, ఒరుగంటి కృష్ణవేణి, ధర్మాల వీరమ్మ, డి. ముత్యం, సుభద్ర, వెంకట రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు





సత్తుపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):
తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు, సౌకర్యాలు అందిపుచ్చుకొని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నారని తహసీల్దార్ టి. శ్రీనివాసరావు అన్నారు. సత్తుపల్లి పాత సెంటర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా తల్లిదండ్రులే 114 మంది నూతన ప్రవేశాలను ప్రచార కర్తలుగా వెళ్లి పాఠశాలలో చేర్పించడానికి కృషి చేశారని ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. సోమవారం పాటశాలలు పున ప్రారంభం సందర్భంగా వచ్చిన చిన్నారులకు తహసీల్దార్, ఉపాధ్యాయులు గులాబీలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం హెడ్ మాస్టర్ చిత్తులూరి ప్రసాద్ అధ్యక్షతన ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలను తహసీల్దార్ శ్రీనివాస్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. బడి బాట కార్యక్రమంలో పిల్లలను చేర్పడానికి సహకరించిన తల్లిదండ్రులు కవిత, శ్రీలక్ష్మి, సునిత, ఏసుమణి, లక్ష్మీలను ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు సన్మానించారు.

# సత్తుపల్లిలో "2 కే రన్" సక్సెస్



సత్తుపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లిలో పోలీసులు నిర్వహించిన 2కే రన్‌కు సోమవారం విశేష స్పందన లభించింది. సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి సిద్దారం రోడ్డులోని లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలు వరకు కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్‌కు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు 2 కే రన్‌కు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభించారు. అనంతరం జేవీఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ దశాబ్ది ఉత్సవాల్లో రాష్ట్ర ప్రగతిని నలు మూలల చాటి చెప్పాలని, ఈ దశాబ్ది ఉత్సవాలలో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా పోలీసులకు ప్రత్యేక వాహనాలను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించే విధంగా కొనసాగుతున్న నేపథ్యంలో నేర ప్రవృత్తి కూడా తగ్గుముఖం పట్టిందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. అనంతరం జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన తెలంగాణ పోలీస్ 2 కే రన్‌ను సత్తుపల్లి పట్టణంలో జేవీఆర్ కళాశాల ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సిద్దారం రోడ్డులోని లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలుకు చేరుకుంది. ఈ రన్‌లో పాల్గొన్న అందరికీ వైట్ టీషర్ట్‌లు, టోపీలు పోలీస్ శాఖ అందించడంతో రన్‌కు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అగ్ర భాగాన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఏసీపీ బి. రామానుజం, బెటాలియన్ కమాండెంట్ ఎస్‌కె. జమీల్‌పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు ప్రధాన పాత్ర పోషించారు. రన్‌లో పాల్గొన్న అధికారులు, అనధికారులు, వివిధ వర్గాల ప్రజలు వైట్ అండ్ వైట్ డ్రస్‌కోడ్‌తో రన్‌లో పాల్గొనగా చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో క ల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ, రూరల్ సీఐలు టి. కరుణాకర్, హెచ్. హనోక్, ఎండిఓ సుభాషిని, ఎంపీపీలు దొడ్డా హైమావతి శంకర్‌రావు, పగుట్ల వెంకేశ్వరరావు, జెడ్పిటీసీలు కె. రామారావు, చెక్కిలాల మోహన్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, మట్టా ప్రసాద్, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్‌లు :

రాష్ట్రంలో పాఠశాలల పున ప్రారంభం సందర్భంగా బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని సదాశివుని పాలెం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పుస్తకాలను సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు ఎం. మాలతిలు పాల్గొన్నారు. కిష్టారం జిల్లా పరిషత్ హైస్కూల్లో సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్‌లు విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో సహపంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, చెరుకు శ్రీనివాస్, లక్ష్మయ్య, తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## బీసీ బంధు పథకాన్ని అమలు చేయాలి



సత్తుపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):
రాష్ట్రంలో దళితులకు దళిత బంధు పథకం మంజూరు చేసినట్లుగానే, బీసీ కులాలకు కూడా బీసీ బంధు పథకాన్ని మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న కొలది బీసీ కులాలపై కపట ప్రేమతో 130 బీసీ కులాలు ఉండగా, వార్డులో కేవలం 14 కులాలకు మాత్రమే రూ. 1లక్ష రుణం ఇస్తామని చెప్పడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో 12బీసీ పెడరేషన్‌లు ఉండగా, ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించని ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీసీ కులాలకు రూ. 1 లక్ష అందిస్తామని , మరో సారి బీసీలను మోసం చేయ డానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని విమర్శించారు. 2014,-15 లో 9 లక్షల మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటి వరకు వారికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు చిల్లపల్లి మాధవ, జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి బి. నాగభూషణం, యువజన సంఘ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ బెజవాడ సాయిశేషు, ఆ సంఘం నాయకులు సిహెచ్. వెంకటేశ్వర్‌రావు, కోమటి తిరుమలరావు, మట్టా చెన్నారావు, విజయ్ బాబు, రామాచారి, పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించడమే సీపీఐ లక్ష్యం

### గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి
### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



సత్తుపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త):
దేశంలో ప్రజా సమస్యలు పరిష్కరించకుండా , ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తూ కుల మతాల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ పార్టీ పెట్టుకుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్‌ఐసి,సింగరేణి, బ్యాంకులు, విశాక హుక్కు, ఓడ రేవులు, ప్రభుత్వ సంస్థ రంగాలనిన్న కారు చౌకగా ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్న మోడీని గద్దె దించేందుకు దేశ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో బీజేపీ హఠావో.. దేశ్‌కి బచ్చావో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఇంకా అనేక మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం అవుతుందని ఆయన అన్నారు. స త్తుపల్లి లాయర్ మల్లెపూల వెంకటేశ్వరరావు ఇంటికి సోమవారం వచ్చిన నారాయణ విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగానికి, ప్రజా స్వామ్యానికి, లౌకిక వాదానికి ముప్పు ఏర్పడిందని, మతం పేరుతో మతోన్మాదం సృష్టిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశంలో సామాన్యులు, నిరుపేదలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న నిత్యవసర ధరలకు బ్రతకలేక దుర్మార్గమైన పరిస్థితిలో ఉన్నారని అన్నారు. తెలంగాణలో గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలని, గవర్నర్ తమిల్ సై బీజేపీ నాయకురాలిగా వ్యవహరిస్తుందని నారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను అమలు చేయాలని, లేదంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ,ఏపి ఏఐటియుసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ . రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియూసి నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి యోబు, అడ్వకేట్ మల్లెపూల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## జలగం వెంగళరావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా : తాటి



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 12, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు విగ్రహాన్ని అశ్వారావుపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తానని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు వర్ధంతి సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు నివాసంలో సోమవారం జలగం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పూల మాలలు నివాళులు అర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో తాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా పనిచేసిన స్వర్గీయ జలగం వెంగళరావు విగ్రహం అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎక్కడ లేక పోవడం తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ప్రాజెక్టులతో పాటు రోడ్లు, పెన్షన్ల పథకాలు అమలు చేశారని అటువంటి మహనీయుడి విగ్రహం నియోజకవర్గంలో ఎక్కడ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. వచ్చే వర్ధంతి నాటికి తన సొంత ఖర్చులతో స్వర్గీయ జలగం వెంగళరావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని పత్రికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రమారావు, చెవ్వా పోలయ్య, పెరుమళ్ల కృష్ణ, ప్రసాద్, శంకర్, చిన్న బాబు, పగడాల కృష్ణ, చిన్నంశెట్టి చిట్టిబాబు, మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఇంటింటి ప్రచారం



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 12, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా సోమవార దమ్మపేట మండల కేంద్రంలో నాయుడు చెన్నారావు స్వగృహంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కట్టల స్వామి దొర మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామానికి చెందిన అబ్దుల్ అఖీమ్‌ని నియమించడం జరిగిందన్నారు. పార్టీ బలోపేదం దిశగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సమవేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో దమ్మపేట మండల పార్టీ అధ్యక్షులు ఎండి. వలీపాషా, గడ్డిపాటి సత్యం, నాయుడు వీరస్వామి, బాబురావు, బోగి సత్యం, బాబురావు, కలికి లక్ష్మణరావు, చిర్రా ధర్మారావు, పానుగంటి మహాలక్ష్మయ్య, పారబల్లి భద్రం పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీని ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఆర్ .సమత పర్యవేక్షణలో నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు సమక్షంలో సోమవారం లెక్కించారు. రూ. 49,715 (2నెలల 15రోజులకు) ఆదాయం రావడం జరిగిందన్నారు. కొత్త లింగాల సర్పంచ్ బొడ్డు కాంతామ్మ ను చైర్మన్, ఈవో, ఇన్స్‌పెక్టర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నర్సింహాచారి, జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు బి.వెంకట పుల్లయ్యశర్మ, సిబ్బంది, భక్తులు ఎన్.నాగేశ్వరరావు, జి.శంకర్‌రావు పాల్గొన్నారు.

## ఆర్కేపురంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

ఆర్కేపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్కార్ ఉచితంగా సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్నకిరణ్, ఉపాధ్యాయురాలు సుశీల, పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతిలు సోమవారం పంపిణీ చేశారు .బడి ఈడు కలిగిన పిల్లలందరూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని హెచ్ఎం రత్నకిరణ్ కోరారు. . ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం



కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో కంటి వెలుగు కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు. .మొత్తం 20,801మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 2744మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేయడం జరిగిందని తెలిపారు. 2363 మంది ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్‌కు అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. లాల్యతండా లో నిర్వహించిన శిబిరంతో కంటి వెలుగు ముగిసిందని తెలిపారు. .ఈ క్రమంలో ఎంపిడివో కె.విజయభాస్కరరెడ్డి, ఎంపివో జివిఎస్, ఏపివో ఏ.శ్రీరాణి, సర్పంచ్ మాలోత్ రాంచందర్, ఉపసర్పంచ్ భూక్యా సునీతశ్రీరాములు, ఎంపిటిసి గుగులోత్ గబ్రు నాయక్, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి చరణ్, ఆప్తాల్మిక్ రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణారావుకు ఘన సత్కారం



కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సాంస్కృతిక పౌర సంబంధాల అధికారులచే దాదాపు 82మంది కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన కొత్తపల్లి కృష్ణారావు "జన హృదయ త్రిలింగ దేశం" అన్న కవిత చదివి వినిపించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం జిల్లా సాంస్కృతిక శాఖ వారిచే ప్రశంసాపత్రం, శాలువాతో సత్కారముతో పాటు రూ. 1,116,00లు పారితోషికం అందుకోవడం జరిగింది. కాగా కామేపల్లి పిహెచ్‌సిలో ఫార్మాశిష్టుగా పనిచేస్తూ ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి కృష్ణారావును మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నెల్లూరి చందన, ఏల్‌టీ కల్లూరి ఉమా మహేశ్వరరావు, స్టాఫ్ నర్స్ పుష్పలత, ఫార్మసిస్ట్ సిరాజ్ ఉనిషాబేగం, వైద్య సిబ్బంది సోమవారం అభినందించారు.

## పోలీస్‌శాఖ అధ్వర్యంలో 2కె రన్..



మిర్యాలగూడ క్రైం, జూన్ 12 ప్రభాతవార్త

సోమవారం మిర్యాలగూడ పోలీశాఖ అధ్వర్యంలో పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 2కె రన్ నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు 2కె రన్ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. 2కె రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, పోలీస్ అధికారులు, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిభకనబర్చిన ప్రథమ ఐదుగురు బాలికలకు, ఐదుగురు బాలురులకు, అశావర్కర్లు, పోలీసులకు 20మందికి ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.1000ల చొప్పున రూ.20వేలు నగదును ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అర్డీఓ చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు నర్సింహులు, రవికుమార్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు చిట్టిబాబునాయక్, పూనాటి లక్ష్మినారా యణ, మదార్‌బాబా, వేణుగోపాల్‌రావు, మట్టపల్లి సైదులు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, కౌన్సిలర్లు, అయాశాఖల అధికారులు, అశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.




## మద్యం వ్యాపారుల పై జేసికి ఫిర్యాదు



నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

ప్రభుత్వ నిభందనలకు విరుద్దంగా ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యం విక్రయాలు చేస్తున్న నేలకొండపల్లి మద్యం సిండికేట్ వ్యాపారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నేలకొండపల్లి, ముదిగొండ సంయుక్త మండల కమిటీ కార్యదర్శి చిర్రా బిక్షం, పాలేరు డివిజన్ కమిటీ కార్యదర్శి సివై పుల్లయ్య, డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం కలక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్‌సెల్ నందు జాయింట్ కలక్టర్ స్నేమలత మొగిలికి వారు ఫిర్యాదు చేసారు. మద్యం సిండికేట్ వ్యాపారులు, ఎక్సైజ్ అధికారులు కుమ్మకై బహిరంగంగా అనుమతి లేని మద్యం దుకాణాలను నిర్వహిస్తున్నారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన



నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు విగ్రహం ఏర్పాటుకు గాను సోమవారం రామచంద్రాపురం గ్రామం నందు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ శంఖుస్థాపన చేసారు. సూరపనేని రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేసారని చెప్పారు. బిసిల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ అభిమానులు, గ్రామస్తులు నాయకులు కాసాని బడేమి యా, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సుబ్బారావు, అంజయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయిలో మహిళా సంక్షేమ దినోత్సవంను ఇల్లందు మార్కెట్ యార్డులో ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి, సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ, ఎం.పార్వతిలు సోమవారం తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, మహిళలు, లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ప్రచారం కూడా నిర్వహించారు.

# ప్రజాగర్జన సభ విజయవంతానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

**- బీజేపీలో చేరితే పునీతులవుతారా..**

**- విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**కొత్తగూడెం, జూన్ 12 – ప్రభాతవార్త:** ప్రజాగర్జన బహిరంగ సభకు తాము చేసిన ప్రచారం, కార్యాచరణ, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారంతో సభ మరింత విజయవంతం అయిందని, ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో ఆయా ప్రాంతాల వారు కూడా పాల్గొని సభ సక్సెస్‌కు సహకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్యలు, ఆర్థిక నేరాలు, మోసాలు చేసిన వారందరూ జైలులో ఉండకుండా బీజేపీలో చేరుతున్నారని, ఆ పార్టీలో చేరిన పునీతులవుతారా అంటూ ఆయన ప్రశ్నించారు. బీజేపీ విధానాలతోనే దేశం తిరోగమనంలో పయనిస్తోందని, బిల్కిస్ బాను రేప్ కేసులో ఉన్న దోషులు విడుదలైతే బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారని, మహిళా రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన నాయకులు దర్జాగా తిరుగుతున్నారని, దేశంలో మహిళలకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. ఈ ప్రజాగర్జన వేదిక సాక్షిగా రాష్ట్రం, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పడం జరిగిందని అన్నారు. తొమ్మిదేళ్లలో వారు ఏం చేశారో చెప్పాలని అన్నారు. దళితులకు, మైనార్టీలకు వనయతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం, తాను బీసీ అని ప్రధాని మోడీ చెప్పుకోవడం తప్ప బీసీలకు కూడా చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్రం, దేశం నుంచి బీజేపీని తరిమికొట్టాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సాబీర్‌పాషా, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, శ్రీనివాస్, సత్యనారాయణచారీ, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకేసీఆర్ ఆలోచనలను అధికారులు ఆచరణలో పెట్టాలి

**- రాష్ట్ర అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకమైంది**

**- 2కే రన్‌లో పాల్గొన్న పాల్గొన్న కలెక్టర్, ఎస్పీలు**

**కొత్తగూడెం, జూన్ 12 – ప్రభాతవార్త:**



సీఎం కేసీఆర్ ఆలోచనలను అధికారులు ఆచరణలో పెట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు తెలంగాణ పోలీస్, జిల్లా ఎస్పీ వినీత్ ఆధ్వర్యంలో జరిగిన 2కే రన్‌ను ప్రారంభించి 2కే రన్‌లో కలెక్టర్, ఎస్పీ, జిల్లా జెడ్పీతో సమానంగా పరిగెత్తి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలను అధికారులు ఆచరణలో పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, జడ్జి వసంత్ పాటిల్, అడిషనల్ జడ్జి రామారావు, ఓఎస్డీ డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎంపీపీ భూక్యా సోనా, తహసీల్దార్‌లు శర్మ, నాగరాజు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆత్మకమిటీ ఐర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, ఆరీఫ్‌ఖాన్, సర్పంచ్‌లు భూక్యా పద్మ, తాటి పద్మ, సర్పంచ్‌లు, సీఐలు రమాకాంత్, అబ్బయ్య, రాజు, కరుణాకర్, ఆర్‌సీఐలు, ఎస్సైలు ప్రవీణ్, తిరుపతి, సుమన్, విజయలక్ష్మి, సోమేష్, శ్రీనివాసరావు, జుబేదా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**-కంటి వెలుగు గొప్ప వరం**

**-మణుగూరు కంటి వెలుగు విజయోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12:** ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని కంటి వెలుగుతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పీహెచ్‌సీ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేద వర్గాలకు కంటి వెలుగు గొప్ప వరం అని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఏ ఒక్కరు కూడా కంటి శుక్లాల సమస్యతో బాధపడవద్దన్నదే సీఎం కేసీఆర్ ఆశయం అన్నారు. ప్రజల ఆకాంక్ష, అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీష, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, డాక్టర్లు, డాక్టర్ పర్శియానాయక్, డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



# ఐకమత్యంగా ఉన్నారని తెలియజేసేదే 3కే రన్




**-14వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమంలో విజయవంతం చేయాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉన్నారని తెలియజేసేదే 3కే రన్ అన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం ఉదయం భద్రాచలంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్‌లో ఏఎస్పీ పారితోష్ పంకజ్, సిఆర్పిఎఫ్ కమాండెంట్ 141 బెటాలియన్ ప్రశాంత్ ధర్, ఇతర శాఖల ఉద్యోగులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో కలిసి 3కే రన్‌ను ఏఎస్పి, పీఓ ప్రారంభించి రన్‌లో పాల్గొన్నారు. జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమై సాయిబాబా గుడి నుండి తిరిగి బ్రిడ్జి సెంటర్ వరకు 3కే రన్ చేసిన అనంతరం బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2 నుండి 22 జూన్ వరకు ఒక్కొక్క శాఖ 9 సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియడానికి ఈ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని, దీనిలో ముఖ్య ఉద్దేశం ఈ 9 సంవత్సరాలలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, ఏర్పడక ముందు ఏ విధంగా ఉండేదో ప్రజలు గ్రహించడానికి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని, దానిలో భాగంగా ఈ త్రీ కే రాన్ చేయడం జరిగిందని దీని వలన మనసుల యొక్క ఆరోగ్య స్థితిగతులు ఏ విధంగా దుంటాయో తెలిసిపోతుందని, కనుక వయసు పైబడిన వృద్ధుల నుండి మొదలుకొని విద్యార్థుల వరకు ప్రతిరోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్కొక్క శాఖది వారు సాధించిన ప్రగతిని ఈ పది రోజులవరకు తెలియజేయడం జరిగిందని, మిగతా పది రోజులు వేరే వేరే శాఖ వారు సాధించిన ప్రగతి గురించి ప్రజలకు తెలియజేస్తారని, 14వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ తరపున నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం ఏఎస్పీ పారితోస్ పంకజ్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా 3కే రన్ ప్రారంభించామని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లల నుండి మొదలుకొని పెద్దల వరకు ఆరోగ్యంగా ఉండడానికి వారు ప్రతి రోజు చేసే దయనందన కార్యక్రమాలలో వ్యాయామం అనేది ఒక పార్ట్‌గా సమయాన్ని కేటాయించుకొని చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 3కే రన్ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా త్రి కే రన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, అసిస్టెంట్ జుడిషియల్ మెజిస్ట్రేట్ సాంబ దుర్గ, 141 సెకండ్ బెటాలియన్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, సింగరాహవులు, సంజీవ్ భగత్, కృష్ణారెడ్డి, ఇంట లిజెంట్ ఎస్ఐ యాకూబ్, మునికృష్ణ, శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ నాగలోక్ష్మి, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ స్వచ్ఛంధ సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.